# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01   సంచిక : 208,   ఎడిటర్: మార్పు సాయి కుమార్   పేజిలు : 08,   వెల రూ. 5రూ/   శనివారం -23 - నవంబర్ - 2024

Published From, Srikakulam : Circulated at,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool , Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## రష్యా ఖండాంతర క్షిపణి ప్రయోగంతో ఉక్రెయిన్ అతలాకుతలం



- రాజధాని కీవ్, ఒడెస్సా, డినిప్రోపెట్రోవిస్కలలో నిలిచిపోయిన విద్యుత్తు సరఫరా
- అత్యవసర వస్తువుల సరఫరాపై తీవ్ర ప్రభావం
- చీకట్లో భయంభయంగా గడుపుతున్న కోట్లాదిమంది
- ఇటీవల ఉక్రెయిన్ దీర్ఘశ్రేణి క్షిపణి ప్రయోగంపై రష్యా సీరియస్
- హెచ్చరించినట్టుగానే కీవ్‌పై విరుచుకుపడిన రష్యా

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్.. 10 మంది మావోయిస్టుల మృతి!



- భెజ్జీ ప్రాంతంలో శుక్రవారం తెల్లవారుజామున ఎన్‌కౌంటర్
- ఒడిశా మీదుగా ఛత్తీస్‌గఢ్‌లోకి నక్సలైట్లు ప్రవేశిస్తున్నారనే సమాచారంతో డీఆర్‌జీ ఆపరేషన్
- ఎన్‌కౌంటర్ జరిగినట్లు ఎస్పీ కిరణ్ చవాన్ ధ్రువీకరణ

## భారత్ ఆగ్రహంతో దిగొచ్చిన కెనడా..

### దినపత్రిక కథనాలు ఊహాజనితమని కొట్టిపడేసిన ట్రూడో ప్రభుత్వం



- ఖలిస్థానీ ఉగ్రవాది నిజ్జర్ హత్య ప్రణాళిక మోదీ, జైశంకర్, దోవల్‌కు తెలుసంటూ కెనడా పత్రిక కథనం
- భారత్ ఆగ్రహంతో వివరణ ఇచ్చుకున్న కెనడా ప్రభుత్వం
- నిజ్జర్ హత్య సహా మరే నేర చర్యల్లోనూ వారి ప్రమేయం లేదని స్పష్టీకరణ

## అమెరికాలో కేసులు వాయిదా వేయించుకునే పరిస్థితి లేదు

### : జగన్ ను ఉద్దేశించి గోరంట్ల బుచ్చయ్య చౌదరి



- రూ. 1,750 కోట్లు లంచం తీసుకోవడం జగన్ కు ఒక లెక్క కాదన్న గోరంట్ల
- గంగవరం పోర్టును అదానీకి అక్రమంగా కట్టబెట్టారని ఆరోపణ
- అదానీ కేసులో జగన్ బుక్ కావడం ఖాయమని వ్యాఖ్య



# ఇది సంఘర్షణకు సమయం కాదు..

### సవాళ్లను అధిగమించడమే లక్ష్యం కావాలి: ప్రధాని మోదీ

'ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒక భవిష్యత్తు'

:- భారత్ శాంతికి అండగా నిలుస్తోంది -:

- బానిసత్వం నుండి విముక్తి కోసం కలిసి పోరాడి స్వాతంత్ర్యం పొందామని ప్రధాని మోదీ వెల్లడి
- ప్రజాస్వామ్యం పౌరులకు ఉజ్వల భవిష్యత్తుకు హామీ ఇస్తుంది
- గయానా పార్లమెంట్ నుంచి ప్రపంచానికి ప్రధాని మోదీ సందేశం
- విస్తరణ స్ఫూర్తితో మేమెప్పుడూ ముందుకు వెళ్లలేదని ప్రధాని మోదీ

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గయానా పర్యటనలో ఉన్నారు. గురువారం(నవంబర్ 21) గయానా పార్లమెంట్ ప్రత్యేక సమావేశంలో ఆయన ప్రసంగించారు. ప్రధాన మంత్రి తన ప్రసంగంలో, "గయానా అత్యున్నత గౌరవాన్ని ఇచ్చింది.

## అదానీతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలు రద్దు చేయాలి : రాహుల్ గాంధీకి కేటీఆర్ డిమాండ్



- రాహుల్ గాంధీకి చిత్తశుద్ధి ఉంటే రద్దు చేస్తున్నట్లు ప్రకటన చేయాలన్న కేటీఆర్
- స్కిల్ యూనివర్సిటీకి అదానీ ఇచ్చిన రూ.100 కోట్లు వెనక్కివ్వాలని డిమాండ్
- అదానీతో రేవంత్ దోస్తీ అధిష్ఠానానికి తెలిసే జరుగుతోందా? కాదా? అని కేటీఆర్ ప్రశ్న

## రేవంత్ సర్కార్ అరుదైన ఘనత!



### తొలి ఏడాదిలోనే అర లక్ష ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ..

హైదరాబాద్, నవంబర్ 22: ప్రజా పాలనలో తెలంగాణ యువత భవిత మలుపు తిరిగిందా అంటే అవుననే అంటుంది తెలంగాణ ప్రభుత్వం. తొలి ఏడాదిలోనే ప్రజా ప్రభుత్వం యువతకు ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగ నియామకాల మేళా నిర్వహిం చామంటుంది. ఉద్యోగాల భర్తీలో కొత్త రికార్డు నమోదు చేసింది తెలంగాణ సర్కార్. దేశంలో ఏ రాష్ట్రంలోలేని విధంగా మొదటి ఏడాదిలోనే 53 వేలకుపైగా ఉద్యోగ నియామకాలు చేపట్టింది. గడిచిన పదేండ్లలో ఉద్యోగాల భర్తీలేక విసిగివేసారిన నిరుద్యోగుల జీవితాల్లో సరికొత్త మార్పు తెచ్చింది.

## ఆంధ్ర రాష్ట్రాన్ని అదానీ రాష్ట్రంగా చేశాడు..

# జగన్ పై షర్మిల ఫైర్



- జగన్ కు అదానీ లంచం ఇచ్చినట్లు అమెరికా స్పష్టంగా చెప్పిందన్న షర్మిల
- అదానీ దేశం పరువు తీస్తే, జగన్ ఆంధ్ర రాష్ట్రం పరువు తీశారని మండిపాటు
- రూ.1750 కోట్లు తీసుకుని ప్రజలను జగన్ తాకట్టు పెట్టారని విమర్శ

# పెద్ద మాటలు చెప్పే రేవంత్.. ఈ ప్రశ్నలకు బదులిస్తారా?

- తెలంగాణలో మాటలతో మనసు దోచుకునే నేతలకు కొదవ లేదు
- ప్రతిపక్ష నేతపై మాటలతో విరుచుకుపడే విషయంలో మాత్రం తన సామర్థ్యాన్ని నూటికి నూరుశాతం ప్రదర్శిస్తున్నారు
- రేవంత్ ప్రభుత్వం కొలువు తీరి దగ్గర దగ్గర 11 నెలలు దాటేసింది
- ప్రజల నుంచి వస్తున్న చిన్న చిన్న సందేహాలకు సరైన రీతిలో సమాధానం చెప్పేస్తే బాగుంటుందన్న అభిప్రాయం వ్యక్తం
- మిగిలిన ఆర్నెల్ల కాలంలో పాలన మీద ప్రభుత్వం పట్టు ఎందుకు తెచ్చుకోలేకపోతోంది



హైదరాబాద్: దీన్ని అదృష్టమని అనాలో.. తెలంగాణ ప్రజల దురదృష్టం అనాలో అర్థం కాని పరిస్థితి. మాటలతో మనసుల్ని ఆకట్టుకునే పాలకుడు ఉంటే ఆ సౌలభ్యం వేరుగా ఉంటుంది. దీనికి కారణం.. ప్రభుత్వం చేపట్టే పనులు.. చేస్తున్న పనుల గురించి వివరంగా చెప్పే

# వైసీపీ అంతమే పవన్ పంతం ?

- 151 సీట్లు వచ్చింది వైసీపీకే అలాగే 11 సీట్లూ దక్కింది
- వైసీపీ 11 సీట్లకు తగ్గి ఓడింది కానీ 40 శాతం ఓటు షేర్ ఆ పార్టీకి వచ్చింది
- వైసీపీని 2024 దెబ్బ సరిపోదని మరోసారి గట్టి దెబ్బ తీయాలని కూటమి పెద్దలు
- జనసేన ఆలోచనలు అధినాయకత్వం పూర్వపాలకు ఎంతవరకూ మద్దతు దక్కుతుంది అన్నది చర్చ



అమరావతి : ఏపీలో వైసీపీని పాతాళానికి తొక్కేస్తాను అని నర్సాపురం సభలో పవన్ భారీ స్టేట్మెంట్ ఇచ్చినపుడు ఎవరూ పెద్దగా నమ్మలేదు. అప్పట్లో వైసీపీ



## పట్టెడు అన్నం కోసం విద్యార్థుల పోరాటం.. మూసీ ముడుపుల కోసం రేవంత్ ఆరాటం: కేటీఆర్

- విద్యార్థి కడుపుకు నాణ్యమైన బుక్కెడు బువ్వ కోసం ఖర్చుపెట్టవా....
- మంత్రుల షికార్లు మూసీలో లక్షల కోట్లు కుమ్మరిస్తున్న ముఖ్యమంత్రి
- పంచభక్ష పరమాన్నాలు తిని హెలికాప్టర్లలో రేవంత్, మంత్రుల షికార్లు చేస్తున్నారు

## అదానీతో ఒప్పందం చేసుకోలేదు..

### వైసీపీ ప్రభుత్వంపై వస్తున్న వార్తల్లో నిజం లేదు: వైసీపీ



- అదానీపై అమెరికాలో కేసు
- గత ఏపీ ప్రభుత్వాధినేతకు రూ. 1,750 కోట్లు లంచంగా ఇచ్చారని ఆరోపణ
- తమ ప్రభుత్వం సెకీతో ఒప్పందం చేసుకుందన్న వైసీపీ

అమరావతి : భారత్ లో సోలార్ పవర్ ప్రాజెక్టుకు సంబంధించి దాదాపు రూ. 2,100 కోట్లు లంచంగా ఇచ్చారంటూ అదానీతో పాటు 8 మందిపై అమెరికాలో కేసు నమోదైన సంగతి తెలిసిందే. గత ఏపీ ప్రభుత్వాధినేతకు రూ. 1,750 కోట్లు లంచంగా ఇచ్చారని కేసులో పేర్కొన్నారు. దీనిపై వైసీపీ కేంద్ర కార్యాలయం అధికారికంగా స్పందించింది. విద్యుత్ కొనుగోలుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ సెకీతో మాత్రమే వైసీపీ ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని... అదానీ గ్రూప్ తో ఏపీ డిస్కమ్ లు

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక
శనివారం - 23 - నవంబర్ - 2024

# రష్యా ఖండాంతర క్షిపణి ప్రయోగంతో ఉక్రెయిన్ అతలాకుతలం

**న్యూఢిల్లీ,** రష్యా ప్రయోగించిన ఖండాంతర క్షిపణితో ఉక్రెయిన్‌లో పరిస్థితులు ఒక్కసారిగా తారుమారయ్యాయి. ఇరు దేశాల మధ్య దాదాపు రెండేళ్లుగా కొనసాగుతున్న యుద్ధం రష్యా ఖండాంతర క్షిపణి ప్రయోగంతో ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారింది. రష్యా బాలిస్టిక్ క్షిపణి ప్రయోగం తర్వాత ఉక్రెయిన్‌లో కోట్లాదిమందికి విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. రాజధాని కీవ్, ఒడెస్సా, డినిప్రోపెట్రోవిస్క్‌లలో అత్యవసర పరిస్థితులు నెలకొన్నాయి. అత్యవసర వస్తువుల సరఫరాపై తీవ్ర ప్రభావం చూపింది. దీంతో ప్రజలు ఇళ్లకే పరిమితమై బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. అమెరికా తయారీ దీర్ఘశ్రేణి క్షిపణులు ఏటీఏసీఎంఎస్‌లను ఉక్రెయిన్ ప్రయోగించడాన్ని తీవ్రంగా పరిగణించిన రష్యా... నిన్న ఉక్రెయిన్‌పై ఖండాంతర క్షిపణిని పరీక్షించి తమ ఉద్దేశాన్ని చాటిచెప్పింది. తనపై పశ్చిమ దేశాల క్షిపణుల ప్రయోగానికి అనుమతిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని అమెరికా, దాని మిత్ర దేశాలను రష్యా కొన్ని నెలలుగా హెచ్చరిస్తూ వస్తోంది. అయినప్పటికీ రష్యా భూభాగంపైకి ఏటీఏసీఎంఎస్‌లను పరీక్షించేందుకు బైడెన్ ప్రభుత్వం ఉక్రెయిన్‌కు అనుమతినిచ్చింది. ఆ వెంటనే ఉక్రెయిన్ వాటిని ప్రయోగించింది. దీంతో ప్రతీకారేచ్ఛతో రగిలిపోయిన మాస్కో నాయకత్వం... ఖండాంతర బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగించి కీవ్‌కు హెచ్చరికలు జారీచేసింది.

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్.. 10 మంది మావోయిస్టుల మృతి!

**హైదరాబాద్,** : ఛత్తీస్‌గఢ్‌లోని కొంటాలో భద్రతా దళాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పది మంది మావోయిస్టులు మరణించారు. భెజ్జీ ప్రాంతంలో శుక్రవారం తెల్లవారుజామున ఈ ఎన్‌కౌంటర్ జరిగినట్లు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కిరణ్ చవాన్ ధ్రువీకరించారు. ఘటనాస్థలి నుంచి భద్రతా దళాలు మూడు ఆటోమేటిక్ తుపాకులు సహా పలు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నాయి. ఒడిశా మీదుగా ఛత్తీస్‌గఢ్‌లోకి నక్సలైట్లు ప్రవేశిస్తున్నారనే పక్కా సమాచారంతో డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ) ఈ ఆపరేషన్ చేపట్టింది. కాగా, ఎన్‌కౌంటర్ జరిగినట్లు బస్తర్ ఇన్‌స్పెక్టర్ జనరల్ పి.సుందర్‌రాజ్ కూడా ధ్రువీకరించారు. అయితే, మృతుల సంఖ్య, స్వాధీనం చేసుకున్న ఆయుధాల వివరాలను ఆయన వెల్లడించలేదు. ప్రస్తుతం ఇంకా కాల్పులు జరుగుతూనే ఉన్నాయని వార్తా సంస్థ పీటీఐ పేర్కొంది. ఇదిలాఉంటే.. గత నెలలో ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్-దంతెవాడ సరిహద్దుల్లోని అటవీప్రాంతంలో 31 మంది మావోయిస్టులను భద్రతా దళాలు కాల్చి చంపిన విషయం తెలిసిందే. ఈ ఎన్‌కౌంటర్ సమయంలోనూ భద్రతా దళాలు భారీ మొత్తంలో ఆయుధాలు స్వాధీనం చేసుకున్నాయి.

## భారత్ ఆగ్రహంతో దిగొచ్చిన కెనడా.. దినపత్రిక కథనాలు ఊహాజనితమని కొట్టిపడేసిన ట్రూడో ప్రభుత్వం

**న్యూఢిల్లీ,** ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్‌సింగ్ నిజ్జర్ హత్య కేసు సహా మరే నేర చర్యల్లోనూ భారత ప్రధాని మోదీ సహా ఆ దేశ అత్యున్నతాధికారులకు సంబంధం ఉన్నట్టు ఎలాంటి ఆధారాలు లేవని కెనడా ప్రభుత్వం స్పష్టం చేసింది. భారత ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా కనుసన్నల్లోనే నిజ్జర్ హత్య జరిగిందంటూ జాతీయ భద్రతాధికారిని ఉటంకిస్తూ కెనడా దినపత్రిక ఒకటి కథనం రాసుకొచ్చింది. మోదీ, విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌కు నిజ్జర్ హత్య ప్రణాళిక గురించిన సమాచారం ఉందని పేర్కొంది. ఈ కథనాన్ని భారత్ తీవ్రంగా ఖండించింది. తాజాగా ఇదే విషయమై కెనడా ప్రభుత్వం స్పందించింది. వార్తా కథనాన్ని సమర్థించేలా ప్రధాని మోదీకి వ్యతిరేకంగా నేరుగా ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టం చేసింది. ప్రజల భద్రతకు ముప్పు పొంచి ఉన్న వేళ అక్టోబర్ 14న రాయల్ కెనడియన్ మౌంటెడ్ పోలీసులు (ఆర్‌సీఎంపీ), అధికారులు కెనడాలో అసాధారణ చర్య తీసుకున్నారని, భారత ఏజెంట్లు కెనడాలో పాల్పడుతున్న నేర కార్యకలాపాలపై బహిరంగ ఆరోపణలు చేశారని పేర్కొంది. అయితే, ఈ కార్యకలాపాలకు సంబంధించి భారత ప్రధాని మోదీ, మంత్రి జైశంకర్ కానీ, ఎన్‌ఎస్‌ఏ అజిత్ దోవల్‌కు కానీ సంబంధం ఉన్నట్టు కెనడా ఎప్పుడూ చెప్పలేదని వివరణ ఇచ్చింది. దీనికి విరుద్ధంగా ఎలాంటి కథనాలు ప్రచురితమైనా అవన్నీ ఊహా జనితమేనని స్పష్టం చేసింది. గతేడాది జరిగిన నిజ్జర్ హత్యలో భారత ప్రధాని మోదీ హస్తం ఉందంటూ కెనడా దినపత్రిక 'లుడిక్రౌస్' ప్రచురించిన కథనంపై భారత ప్రభుత్వం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడంతో దిగొచ్చిన కెనడా ఈ ప్రకటన చేసింది.

## అమెరికాలో కేసులు వాయిదా వేయించుకునే పరిస్థితి లేదు : జగన్ ను ఉద్దేశించి గోరంట్ల బుచ్చయ్య చౌదరి

**అమరావతి :** తన అవినీతి ఖ్యాతిని వైసీపీ అధినేత జగన్ విశ్వవ్యాప్తం చేసుకున్నారని టీడీపీ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఎద్దేవా చేశారు. రూ. 60 వేల కోట్లు దోచుకున్న జగన్ ఈడీ, సీబీఐ కేసుల్లో ఉన్నారని... అయినా 12 ఏళ్లుగా కేసులను నడుపుకుంటూ వెళుతున్నారని విమర్శించారు. జైలుకు వెళ్లకుండా కేసులను ఎలా పొడిగించుకోవాలో తెలిసిన వ్యక్తి జగన్ అని అన్నారు. అలాంటి వ్యక్తికి రూ. 1,750 కోట్లు లంచం తీసుకోవడం ఒక లెక్కా? అని ప్రశ్నించారు. ఇండియాలో అయితే కేసులు వాయిదా వేయించుకోవచ్చని... అమెరికాలో వాయిదా వేయించుకునే అవకాశం లేదని చెప్పారు. అదానీ నుంచి లంచం తీసుకున్న కేసులో జగన్ బుక్ కావడం ఖాయమని అన్నారు. అదానీతో జగన్ అనేక ఒప్పందాలు చేసుకున్నారని బుచ్చయ్య చౌదరి తెలిపారు. ఒక తెలుగువాడు నిర్వహిస్తున్న గంగవరం పోర్టును జగన్ అక్రమంగా అదానీకి కట్టబెట్టారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి అయిన తర్వాత జగన్ అవినీతి పరాకాష్ఠకు చేరుకుందని అన్నారు. తాడేపల్లిలోని నివాసానికి ప్రభుత్వ ఖర్చుతో ఇనుప బారికేడ్లు పెట్టుకున్నారని బుచ్చయ్య చౌదరి విమర్శించారు. సీఎంగా ఎక్కడ పర్యటనకు వెళ్లినా చెట్లు కొట్టేయడం, దుకాణాలను మూసేయడం, పరదాలు కట్టుకోవడం చేసేవారని... ఇంత పిరికివాడు సీఎం ఎలా అయ్యాడని ఎద్దేవా చేశారు.

# రేవంత్ సర్కార్ అరుదైన ఘనత!

మొదటి పేజీ తరువాయి

అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యూపీఎస్సీ తరహాలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళన చేపట్టారు. అప్పటివరకు పెండింగ్‌లో ఉన్న పరీక్షలు, ఫలితాలకు ఉన్న అడ్డంకులన్నింటినీ ప్రభుత్వం తొలిగించింది. పదేండ్లుగా ఉద్యోగాల భర్తీ లేనందున యువత నష్టపోకుండా టీజీపీఎస్సీ నియామకాలకు వయో పరిమితిని సడలించింది. గత ప్రభుత్వంలో రద్దయినవి.. వాయిదా పడ్డవి.. పెండింగ్‌లో పెట్టిన ఫలితాలన్నింటినీ విడుదల చేసింది. ఎంపికైన అభ్యర్థులందరికీ నియామక పత్రాలను అందించింది. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో వార్షిక జాబ్ క్యాలెండర్‌ను సైతం ప్రకటించింది. క్యాలెండర్ ప్రకారం ప్రభుత్వ ఉద్యోగ నియామకాలను నిరంతర ప్రక్రియగా నిర్వహించే వినూత్న విధానాన్ని అమల్లోకి తెచ్చింది. బీఆర్ఎస్ హయాంలో పదేండ్లలో ఒకేసారి డీఎస్సీ వేసి 7,857 టీచర్ పోస్టులు భర్తీ చేస్తే%ొ% కొత్త ప్రభుత్వం కేవలం పది నెలల వ్యవధిలోనే 11,062 పోస్టులతో మెగా డీఎస్సీ 2024 నిర్వహించింది. జులైలో పరీక్షలు నిర్వహించి, రికార్డు వేగంతో సెప్టెంబర్ 30వ తేదీన ఫలితాలను వెల్లడించింది. ఎంపికైన అభ్యర్థులకు దసరా పండుగ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందించారు. వీరిలో 10,006 మంది ఉద్యోగాల్లో చేరారు. రెసిడెన్షియల్ సొసైటీల పరిధిలో టీజీటీ, పీజీటీ, జూనియర్ లెక్చరర్లు, డిగ్రీ కాలేజీ లెక్చరర్ పోస్టులన్నీ కలిపి కొత్త ప్రభుత్వం 8,304 మందికి నియామక పత్రాలను అందించింది. పేపర్ లీకేజీతో గందరగోళంగా మారిన గ్రూప్ 1 పరీక్షను కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దు చేసింది. 563 పోస్టులతో కొత్త నోటిఫికేషన్ ఇచ్చింది. గ్రూప్ 1 ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలను విజయవంతంగా నిర్వహించింది. షెడ్యూలు ప్రకారమే నవంబర్లో గ్రూప్ 3 పరీక్షలు నిర్వహించింది. డిసెంబర్ 15, 16 తేదీల్లో గ్రూప్ 2 పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేసింది. టీజీపీఎస్సీ వివిధ నోటిఫికేషన్‌ల ద్వారా ఈ ఏడాదిలో 3,393 ఉద్యోగ నియామకాలు చేపట్టింది. ఇరిగేషన్ విభాగంలో 687 మంది ఏఈఈలకు, రవాణా శాఖ పరిధిలో 96 మంది ఏఎంవీఐలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా నియామక పత్రాలు అందించారు.

# పట్టెడు అన్నం కోసం విద్యార్థుల పోరాటం.. మూసీ ముడుపుల కోసం రేవంత్ ఆరాటం: కేటీఆర్



హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రభుత్వ, గురుకుల పాఠశాలల్లో వరుసగా జరుగుతున్న ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్నప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అలసత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ నీలి మేఘాల్లో విహరిస్తుంటే, గురుకులాల భవిష్యత్తుపై నీలి నీడలు కమ్ముకున్నాయని విమర్శించారు. పట్టెడు అన్నం కోసం విద్యార్థుల పోరాటం చేస్తుంటే.. మూసీ ముడుపుల కోసం రేవంత్ ఆరాటం అంటూ మండిపడ్డారు. పురుగుల అన్నం తిని అంబులెన్సుల్లో విద్యార్థులు దవాఖానల పాలవుతుండగా, పంచభక్ష పరమాన్నాలు తిని హెలికాప్టర్లలో రేవంత్, మంత్రుల షికార్లు చేస్తున్నారని ఫైరయ్యారు. మూసీలో లక్షల కోట్లు కుమ్మరిస్తున్న ముఖ్యమంత్రి.. విద్యార్థి కడుపుకు నాణ్యమైన బుక్కెడు బువ్వ కోసం ఖర్చుపెట్టవా అంటూ ఎక్స్ వేదికగా ప్రశ్నించారు.

'నీలి మేఘాల్లో సీఎం రేవంత్.. నీలి నీడల్లో గురుకులాల భవిష్యత్తు

పట్టెడు అన్నం కోసం విద్యార్థుల పోరాటం- మూసీ ముడుపుల కోసం రేవంత్ ఆరాటం కంచం లో పురుగులు, కాటేసే పాములు, కారణం లేని మరణాలతో విద్యార్థుల పో రాటం- అదానితో దోస్తీ,అల్లుడి ఆస్తుల కోసం రేవంత్ ఆరాటం కనీస వసతులు లేక,సరిపడా మరుగుదొడ్లు లేక,అనారోగ్యాలతో విద్యార్థుల పోరాటం-లగచర్ల పై లాఠీ విరిచి, రైతుల నడ్డి విరిచి ఫార్మా పేరుతో భూదందాకై రేవంత్ ఆరాటం పురుగుల అన్నం తిని అంబులెన్స్ లో విద్యార్థులు-పంచభక్ష పరమాన్నాలు తిని హెలికాప్టర్ లో రేవంత్, మంత్రుల షికార్లు మూసీలో లక్షల కోట్లు కుమ్మరిస్తున్న ముఖ్యమంత్రి-విద్యార్థి కడుపుకు నాణ్యమైన బుక్కెడు బువ్వ కోసం ఖర్చుపెట్టవా?' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# ఇది సంఘర్షణకు సమయం కాదు.. సవాళ్లను అధిగమించడమే లక్ష్యం కావాలి: ప్రధాని మోదీ

మొదటి పేజీ తరువాయి




ఇందుకు గయానాలోని ప్రతి పౌరునికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఇక్కడి పౌరులందరికీ చాలా ధన్యవాదాలు. ఈ గౌరవాన్ని భారత పౌరులకు అంకితం చేస్తున్నానని" ప్రధాని మోదీ ఉద్వేగానికి లోనయ్యారు. భారత్ %-% గయానా రెండూ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తున్నాయని మోదీ స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యం మన DNAలో ఉందని, వేరే దేశానికి వెళ్లి అక్కడి చరిత్ర మీ సొంతం అనుకోవడం చాలా అరుదు. భారత్-గయానా రెండూ ఒకే విధమైన బానిసత్వాన్ని చూశాయి. స్వాతంత్ర్య పోరాటంలో ఇక్కడా, భారతదేశంలో ఎంత మంది తమ ప్రాణాలను త్యాగం చేశారు. బానిసత్వం నుండి విముక్తి కోసం కలిసి పోరాడి స్వాతంత్ర్యం పొందామని ప్రధాని మోదీ వెల్లడించారు. 140 కోట్ల మంది భారతీయుల తరపున గయానా ప్రజలకు అభినందనలు తెలిపారు మోదీ. గయానాలో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు చేస్తున్న ప్రతి ప్రయత్నం ప్రపంచాన్ని బలపరుస్తోందన్నారు. భారత్-గయానా స్వాతంత్ర్యం పొందినప్పుడు, ప్రపంచం వివిధ సవాళ్లను ఎదుర్కొంది. నేడు వివిధ సవాళ్లు ఉన్నాయి. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత నిర్మించిన వ్యవస్థలు, సంస్థలు కుప్పకూలుతున్నాయి. ప్రపంచం దాని వైపు వెళ్ళాల్సిన దిశలో కాకుండా వేరే దిశలో చిక్కుకుందని ప్రధాని మోదీ తెలిపారు. 'ప్రజాస్వామ్యం ఫస్ట్, హ్యూమానిటీ ఫస్ట్' అనేది నేటి ప్రపంచ ప్రగతికి అతిపెద్ద మంత్రమని ప్రధాని మోదీ అన్నారు. మనం దీనిని ప్రాతిపదికగా చేసుకున్నప్పుడు, ఫలితాలు మానవాళికి ప్రయోజనకరంగా ఉంటాయి. మానవత్వం ఆత్మ మొదట మన నిర్ణయాల దిశను నిర్ణయిస్తుంది. మానవత్వం మొదట నిర్ణయాలకు ప్రాతిపదికగా మారినప్పుడు, ఫలితాలు మానవాళికి కూడా మేలు చేస్తాయి. అందరినీ వెంట తీసుకెళ్లాలని, అందరినీ వెంట తీసుకెళ్లాలని, అందరి అభివృద్ధిలో పాలుపంచుకోవాలని మొదట ప్రజాస్వామ్య స్ఫూర్తి నేర్పుతుందని ప్రధాని మోదీ పునర్ఘాటించారు. ప్రపంచ మానవాళి సంక్షేమానికి ప్రజాస్వామ్యాన్ని మించిన గొప్ప మాధ్యమం లేదని ప్రధాని మోదీ అన్నారు. ప్రజాస్వామ్యం పౌరులకు ఉజ్వల భవిష్యత్తుకు హామీ ఇస్తుంది. ఇది చట్టం కాదు. ప్రజాస్వామ్యం మన డిఎన్ఎలో ఉందని చూపించామన్నారు. ఇది మన దృష్టిలో మరియు ప్రవర్తనలో ఉంది. ప్రపంచాన్ని ఏకం చేయడం విషయానికి వస్తే, భారతదేశం %+%20 అధ్యక్షుడిగా ఉన్నప్పుడు, ప్రపంచానికి 'ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒక భవిష్యత్తు' అనే సందేశాన్ని అందించింది. కరోనా సంక్షోభం వచ్చినప్పుడు, భారతదేశం ఒకే భూమి, ఒకే ఆరోగ్యం అనే సందేశాన్ని ఇచ్చిందని మోదీ గుర్తు చేశారు. గయానా పార్లమెంట్ నుంచి ప్రపంచానికి ప్రధాని మోదీ సందేశం ఇచ్చారు. మెరుగైన ప్రపంచం కోసం ఇది సంఘర్షణకు సమయం కాదని ఆయన అన్నారు. సంఘర్షణకు కారణమయ్యే పరిస్థితులను గుర్తించి వాటిని తొలగించడానికి ఇది సరియైన సమయం. నేడు తీవ్రవాదం, డ్రగ్స్, సైబర్ నేరాలు వంటి సవాళ్లు ఉన్నాయి, వాటిని ఎదుర్కోవడం ద్వారా మాత్రమే రాబోయే తరాల భవిష్యత్తును మెరుగుపరచగలుగుతాము. వనరులను లాక్కోవాలనే భావనకు మనం ఎప్పుడూ దూరంగా ఉండాలని ప్రపంచానికి పిలుపునిచ్చారు ప్రధాని మోదీ. విస్తరణ స్ఫూర్తితో మేమెప్పుడూ ముందుకు వెళ్లలేదని ప్రధాని మోదీ అన్నారు. వనరులను కలిగి ఉండటం, వాటిని దోచుకోవాలనే భావన నుండి మేము ఎల్లప్పుడూ దూరంగా ఉంటామన్నారు. నేడు భారతదేశం అన్ని విధాలుగా ప్రపంచ అభివృద్ధికి అనుకూలంగా ఉంది. భారత్ శాంతికి అండగా నిలుస్తోంది. ఈ స్ఫూర్తితో నేడు భారతదేశం గ్లోబల్ సౌత్ వాయిస్‌గా మారిందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

# పెద్ద మాటలు చెప్పే రేవంత్.. ఈ ప్రశ్నలకు బదులిస్తారా?

మొదటి పేజీ తరువాయి

వీలు ఇలాంటి అధినేత కారణంగా ఉంటుంది. అదే సమయంలో విపక్షాల విమర్శలకు సైతం సమాధానాలు చెప్పే అవకాశం ఉంటుంది. తెలంగాణలో మాటలతో మనసు దోచుకునే నేతలకు కొదవ లేదు. రాష్ట్రం ఏర్పడినంతనే అధికారంలోకి వచ్చి.. పదేళ్లు అప్రతిహతంగా సాగిన కేసీఆర్ కావొచ్చు. ఆయన తర్వాత తెలంగాణ రాష్ట్ర పాలనా పగ్గాలు అందుకున్న రేవంత్ రెడ్డిలు కావొచ్చు. ఇద్దరు మాటల్లో సమ ఉజ్జీలే.అయితే.. ఈ ఇద్దరి అధినేతలు తమ మాటకారితనాన్ని రాజకీయ ప్రయోజనాల కోసమే వాడుతున్నారే తప్పించి.. రాష్ట్ర శ్రేయస్సు కోసం కాదన్న విమర్శ ఉంది. పదేళ్లు తన మాటలతో కేసీఆర్ నెట్టుకొచ్చిన సంగతి తెలిసిందే. ఆయన పాలనలోని లోపాల్ని ఎత్తిచూపుతూ.. ఘాటైన విమర్శలతో ఆయనకు ప్రత్యర్థిగా బరిలోకి వచ్చి.. ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి సైతం.. అధికారంలో ఉన్న వేళ మాటల్నే నమ్ముకుంటున్నారు. పాలన మీద ఆయన ఎంత పట్టు సాధించారన్నది పక్కన పెడితే.. ప్రతిపక్ష నేతపై మాటలతో విరుచుకుపడే విషయంలో మాత్రం తన సామర్థ్యాన్ని నూటికి నూరుశాతం ప్రదర్శిస్తున్నారని చెప్పక తప్పదు. తాజాగా ఆయన గులాబీ నేత కేసీఆర్ ను ఉద్దేశించి ఘాటైన విమర్శలు చేశారు. కేసీఆర్ అనే మొక్కను ఇక మొలవనివ్వనంటూ చాలా పెద్ద మాటే అనేశారు. ఒకవేళ.. అదే నిజమనుకుంటే..

ఆ విషయాన్ని రేవంత్ ప్రస్తావించాల్సిన అవసరం ఏమిటి? అన్నది ప్రశ్న. ప్రజల మదిలో కేసీఆర్ లేకపోతే.. ఆయన ప్రస్తావనను రేవంత్ ఎందుకు తీసుకొస్తున్నట్లు? అన్న సందేహానికి ఆయన సమాధానం ఏమిటి? అన్నది ప్రశ్న. అసెంబ్లీకి రాని కేసీఆర్ ను.. అదే పనిగా అసెంబ్లీకి రావాలని..

చర్చలో పాల్గొనాలని ప్రస్తావించాల్సిన అవసరం ఏమిటి? తమను పట్టించుకోని నేత గురించి ప్రజలు పట్టించుకోరు. అలాంటప్పుడు ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న రేవంత్ ఎందుకు అదే పనిగా పట్టించుకుంటున్నట్లు? అన్నది మరో ప్రశ్న. రేవంత్ ప్రభుత్వం కొలువు తీరి దగ్గర దగ్గర 11 నెలలు దాటేసింది. అందులో నాలుగైదు నెలలు లోక్ సభ ఎన్నికలకు పోయిందని అనుకుందాం. మిగిలిన ఆర్నెల్ల కాలంలో పాలన మీద ప్రభుత్వం పట్టు ఎందుకు తెచ్చుకోలేకపోతోంది. పాలన వరకు ఎందుకు? ప్రతిపక్ష నేతలు సంధిస్తున్న ప్రశ్నలకు.. విమర్శలకు ధీటుగా సమాధానాలు ఎందుకు ఇవ్వలేకపోతోంది. తనకు అన్నీ తెలుసని అదే పనిగా చెప్పుకునే రేవంత్ రెడ్డి..

తెలంగాణ రాష్ట్రంలో గడిచిన11 నెలలుగా రియల్ ఎస్టేట్ ఎందుకు పడకేసింది? దాని స్టేటస్ లో ఎందుకు మార్పులు రావట్లేదు? అలీబాబా అద్భుత దీపం తన చేతిలో ఉన్నట్లు.. తాను ఏమైనా చేసేయగలనని.. తాను చెప్పినవన్నీ చెప్పినట్లే జరుగుతున్నట్లుగా రాజకీయ వ్యాఖ్యలు చేసే సీఎం రేవంత్ మాటల్ని విన్నంతనే.. అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ సైతం ఇలానే మాట్లాడిన విషయాన్ని మర్చిపోకూడదు. అందుకే.. పెద్ద పెద్ద మాటల్ని మాట్లాడే ముందు.. ప్రజల నుంచి వస్తున్న చిన్న చిన్న సందేహాలకు సరైన రీతిలో సమాధానం చెప్పేస్తే బాగుంటుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరి.. దీనిపై సీఎం రేవంత్ ఎప్పుడు ఫోకస్ చేస్తారంటారు?

## అదానీతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలు రద్దు చేయాలి : రాహుల్ గాంధీకి కేటీఆర్ డిమాండ్

**హైదరాబాద్,:** రాహుల్ గాంధీకి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా... అదానీతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసుకున్న అన్ని ఒప్పందాలను రద్దు చేసుకుంటున్నట్లు ప్రకటించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... స్కిల్ యూనివర్సిటీకి అదానీ ఇచ్చిన రూ.100 కోట్లను వెనక్కి ఇవ్వాలన్నారు. తెలంగాణ ప్రయోజనాలను అదానీకి తాకట్టు పెట్టడం సరికాదన్నారు. మన కంటే చిన్న... పేద దేశమైన కెన్యా అదానీతో అన్ని వ్యాపార సంబంధాలను రద్దు చేసుకుందన్నారు. మరి తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అదానీతో కుదిరిన ఒప్పందాలను ఎందుకు రద్దు చేసుకోవడం లేదో రాహుల్ గాంధీ చెప్పాలన్నారు. అదానీ నుంచి ఎంత మేర ఆశించి తెలంగాణ ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుందని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా అదానీపై విమర్శలు చేస్తున్న రాహుల్ గాంధీ... రేవంత్ రెడ్డికి ఫోన్ చేసి అదానీతో ఒప్పందాలు రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. తాము అధికారంలో ఉన్న పదేళ్లు అదానీ తెలంగాణకు రాకుండా నిలువరించామన్నారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రేవంత్ రెడ్డి అదే అదానీతో దోస్తీ చేస్తుంటే రాహుల్ గాంధీ ఎందుకు నిలువరించడం లేదన్నారు. ఢిల్లీలో అదానీతో కొట్లాడుతున్న కాంగ్రెస్... తెలంగాణలో మాత్రం ఎందుకు దోస్తీ చేస్తోందన్నారు. అదానీతో దేశానికి నష్టమని చెప్పిన రాహుల్ గాంధీ... ఆయనతో తెలంగాణకు కూడా నష్టం కాదా? చెప్పాలన్నారు. కాంగ్రెస్ అధిష్ఠానం మాట కాదని.. వారి మాటను పెడచెవిన పెట్టి అదానీ సామ్రాజ్యానికి రేవంత్ రెడ్డి రెడ్ కార్పెట్ పరుస్తున్నారా? అని నిలదీశారు. అదే జరిగితే మాత్రం రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకుంటారా? లేదా? చెప్పాలన్నారు. స్కిల్ యూనివర్సిటీ కోసం రేవంత్ రెడ్డి అదానీ నుంచి రూ.100 కోట్లు స్వీకరించారని, ఇది తప్పా? కాదా? రాహుల్ గాంధీ చెప్పాలన్నారు. ఢిల్లీలో ప్రధాని మోదీ అవినీతిపరుడు అంటున్న రాహుల్ గాంధీ... తెలంగాణ సీఎంను నీతిమంతుడు అని ఎలా అంటారని నిలదీశారు. అదానీతో వ్యాపార సంబంధాలు రాహుల్ గాంధీకి తెలిసి జరిగితే... ఇది ఆయన డబుల్ స్టాండ్‌కు నిదర్శమని విమర్శించారు. రాహుల్ గాంధీ మాటలు పెడచెవిన పెట్టి రేవంత్ రెడ్డి సొంతగా అదానీతో దోస్తీ చేస్తున్నారంటే ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదానీని అరెస్ట్ చేయాలని ఓ వైపు రాహుల్ గాంధీ చెబుతుంటే, అదే అదానీతో ఎందుకు ఎంవోయూలు కుదుర్చుకుంటున్నారో రేవంత్ రెడ్డి కూడా చెప్పాలన్నారు. అదానీ... రాజకీయాల్లో కూడా జోక్యం చేసుకుంటున్నట్లుగా వార్తలు వస్తున్నాయని, మహారాష్ట్రలో ఎన్సీపీ రెండుగా కావడంలో ఆయన పాత్ర ఉందని తెలిసిందన్నారు. ఇటీవల కోహినూర్ హోటల్లో అదానీతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమావేశమయ్యారని, కాబట్టి దీనిపై వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ మంత్రులు బీజేపీ వాషింగ్ మిషన్‌లోకి వెళుతున్నారా? అని ఎద్దేవా చేశారు. మహారాష్ట్రలో అదానీని గజదొంగ అన్న రేవంత్ రెడ్డి... ఇక్కడ మాత్రం ఆహ్వానిస్తున్నారని మండిపడ్డారు. అదానీ విషయంలో బీజేపీ కూడా ఏమీ మాట్లాడటం లేదన్నారు.

## ఆంధ్ర రాష్ట్రాన్ని అదానీ రాష్ట్రంగా చేశాడు.. జగన్ పై షర్మిల ఫైర్

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అవినీతిపై నేడు అంతర్జాతీయంగా చర్చ జరుగుతోందని ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్రంగా విమర్శించారు. ఇది ఒక్క జగన్ కుటుంబానికి మాత్రమే అవమానం కాదని మొత్తం ఆంధ్ర రాష్ట్రానికి, భారత దేశానికే అవమానకరమని అన్నారు. అదానీ గ్రూప్ లంచాల వ్యవహారంలో జగన్ కు రూ.1,750 కోట్ల ముడుపులు ముట్టాయనేది స్పష్టంగా తేలిపోయిందని పేర్కొన్నారు. జగన్ పేరు మాత్రమే బయటపెట్టలేదు తప్ప ఆయనకే లంచం ముట్టిందని అమెరికా స్పష్టంగా వెల్లడించిందని అన్నారు. అదానీ స్వయంగా ఏపీ ప్రభుత్వంలోని కీలకమైన వ్యక్తితో రూ.1,750 కోట్లకు డీల్ కుదుర్చుకున్నాడని, దీంతో అదానీ కంపెనీతో ఏపీ ప్రభుత్వం 25 ఏళ్లకు ఒప్పందం కుదుర్చుకుందని ఆరోపించారని గుర్తుచేశారు. జగన్ తన స్వార్థం కోసం దండుకున్న లంచంతో ఆంధ్రప్రదేశ్ ప్రజలపై ఎంత భారం పడుతుందనేది ఆలోచించలేదన్నారు. లంచం తీసుకుని సోలార్ పవర్ ను అధిక ధరకు కొనుగోలు చేశాడని షర్మిల మండిపడ్డారు. జగన్ కు ముట్టిన 1750 కోట్లకు బదులుగా రాష్ట్ర ప్రజలపై రాబోయే రోజుల్లో రూ.లక్ష కోట్ల భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ ఎప్పుడూ విశ్వసనీయత అంటూ కబుర్లు చెబుతారని గుర్తుచేస్తూ.. అదానీ కంపెనీ విషయంలో లంచం పుచ్చుకుని జగన్ తన విశ్వసనీయతను తనే కాలరాసుకున్నారని విమర్శించారు. అదానీ దేశం పరువు తీస్తే జగన్ ఆంధ్ర రాష్ట్ర పరువును గంగలో కలిపాడని మండిపడ్డారు. అదానీ కంపెనీతో జగన్ చేసుకున్న డీల్స్ లో ఇదొకటి మాత్రమేనని, బయటకు రాని డీల్స్ ఇంకా ఎన్ని ఉన్నాయోనని షర్మిల సందేహం వ్యక్తం చేశారు. గంగవరం పోర్టులో ప్రభుత్వానికి పది శాతం వాటా ఉండేదని షర్మిల గుర్తుచేశారు. ఈ పోర్టు మళ్లీ ప్రభుత్వం చేతికి రావాలని స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి తపన పడ్డారని చెప్పారు. అయితే, వైఎస్ జగన్ సీఎం అయ్యాక గంగవరం పోర్టులో ప్రభుత్వ వాటాను నామమాత్రపు ధరకే గౌతమి అదానీకి కట్టబెట్టారని ఆరోపించారు. దాదాపు 9 వేల పైచిలుకు విలువైన వాటాను అదానీకి కేవలం రూ.640 కోట్లకు అమ్మేశారని మండిపడ్డారు. ఈ డీల్ లో ఎంత లంచం వచ్చిందో జగన్ బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఇలాంటి డీల్స్ ఎన్నో కుదుర్చుకున్నారని, వాటిలో ఎంత లంచాలు తీసుకున్నారో విచారించే వారేలేరని ఆవేదన వ్యక్తం చేశారు. పోర్టులు, డేటా సెంటర్ ఏర్పాటు, సబ్ మెరైన్ డీల్.. ఇలా ప్రాజెక్టులన్నీ అదానీకి కట్టబెట్టారని షర్మిల ఆరోపించారు. అదానీకి అప్పగించిన డీల్స్ అన్నింటినీ రద్దు చేసి, అదానీ గ్రూప్ ను బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని చంద్రబాబు ప్రభుత్వాన్ని షర్మిల డిమాండ్ చేశారు. జగన్ అవినీతిపై విచారణ జరిపించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోందన్నారు. అదానీ అవినీతిపై ఇప్పటికైనా ప్రధాని నరేంద్ర మోదీ విచారణ జరిపించాలని, లేకపోతే మోదీ అవినీతిలో కూరుకుపోయారని భావించాల్సి ఉంటుందని షర్మిల స్పష్టం చేశారు. కేవలం పది పన్నెండేళ్ల వ్యవధిలోనే అదానీ అనే వాడు ప్రపంచ కుబేరుడిగా ఎదిగాడని, దీని వెనక ఎన్ని అవినీతి అక్రమాలు ఉన్నాయో విచారణ జరిపితే బయటపడతాయని షర్మిల చెప్పారు.

## అదానీతో ఒప్పందం చేసుకోలేదు.. వైసీపీ ప్రభుత్వంపై వస్తున్న వార్తల్లో నిజం లేదు: వైసీపీ

మొదటి పేజీ తరువాయి

ఒప్పందాలు చేసుకోలేదని తెలిపింది. వైసీపీ ప్రభుత్వంపై వస్తున్న ఆరోపణల్లో నిజం లేదని స్పష్టం చేసింది. ఉచిత విద్యుత్ ను రైతులకు అందించాలనే లక్ష్యంతో 7 వేల మెగావాట్ల విద్యుత్ ను అత్యంత చౌకగా యూనిట్ కు రూ. 2.49 చొప్పున 2021 డిసెంబర్ 1న ఏపీ డిస్కమ్ లు ఒప్పందం చేసుకున్నాయని తెలిపింది. చంద్రబాబు అనాలోచిత విధానాలతో చేసుకున్న విద్యుత్ కొనుగోలు ఒప్పందాల వల్ల యూనిట్ ధర రూ. 5.10కి చేరిందని... ఇది డిస్కమ్ లపై తీవ్ర ప్రభావాన్ని చూపిందని చెప్పింది. ఈ సమస్యను పరిష్కరించేందుకు సోలార్ పార్క్ లను అభివృద్ధి చేయాలని 2020లో ప్రభుత్వం ప్రతిపాదించిందని తెలిపింది. అంతర్రాష్ట్ర విద్యుత్ ఛార్జీలను మినహాయించి యూనిట్ రూ. 2.49 చొప్పున విద్యుత్ సరఫరా చేసేందుకు సెకీ ప్రతిపాదించిందని... అదే ధరతో 25 ఏళ్ల పాటు 7 వేల మెగావాట్ల విద్యుత్ సరఫరా చేసేందుకు సెకీతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని వెల్లడించింది. దీని వల్ల ప్రభుత్వానికి ప్రతి ఏటా రూ. 3,700 కోట్ల మేర ఆదా అవుతుందని... 25 ఏళ్ల పాటు ఒప్పందం అమల్లో ఉండటం వల్ల రాష్ట్ర ఖజానాకు భారీగా ఆదా అవుతుందని తెలిపింది.

# వైసీపీ అంతమే పవన్ పంతం ?

మొదటి పేజీ తరువాయి



భారీ మెజారిటీతో అధికారంలో ఉంది. మరోసారి అధికారంలోకి వస్తుందన్న ధీమాతో ఉంది. / ఇక ఓడినా ఆ పార్టీ బలం దానికి ఉంటుందని అనుకున్నారు. కానె సీన్ కట్ చేస్తే చరిత్రలో ఏ పార్టీకి రాని దారుణ పరాభవం వైసీపీకి దక్కింది. 151 సీట్లు వచ్చింది వైసీపీకే అలాగే 11 సీట్లూ దక్కింది అదే పార్టీకే ఇలా రెండు రికార్డులూ అయిదేళ్ళ తేడాతో క్రియేట్ చేసి ఫ్యాన్ పార్టీ స్విచ్ ఆపు చేసుకుంది. దానికి కారకుడిగా పవన్ ని అంతా మెచ్చుకున్నారు. ఇదిలా ఉంటే వైసీపీ 11 సీట్లకు తగ్గి ఓడింది కానీ 40 శాతం ఓటు షేర్ ఆ పార్టీకి వచ్చింది. అంతే కాదు రాజ్యసభ లోక్ సభలో మండలిలో ఆ పార్టీ ప్రాతినిధ్యం ఉంది. ఇక లోకల్ బాడీస్ లో కూడా వైసీపీ గట్టిగా ఉంది. ఆరు నెలల కూటమి పాలన పూర్తి అవుతోంది. వైసీపీ అనుకున్నంతగా ఇబ్బంది పడడం లేదు. ఆ పార్టీ వైపు ఉన్న వారు ఉన్నారు. పైగా కూటమి ఫెయిల్ అయితే తమదే అధికారం అన్న ధీమా వైసీపీలో కనిపిస్తోంది. దాంతో వైసీపీని 2024 దెబ్బ సరిపోదని మరోసారి గట్టి దెబ్బ తీయాలని కూటమి పెద్దలు ఎటూ ఆలోచిస్తున్నారు. అందులో పవన్ ముందున ఉన్నారని అంటున్నారు. ఏపీలో వైసీపీ రహిత రాజకీయం రావాలని కూడా ఆయన ప్రతిపక్షంలో ఉన్నపుడు కోరుకున్నారు. ఏపీకి వైసీపీ హానికరమని ప్రచారం చేశారు. అటువంటి వైసీపీ ఒక ఎన్నిక తరువాత మళ్లీ పుంజుకుని అధికారంలోకి వస్తే స్ట్రాంగ్ అయిపోతుంది. అందుకే ఆ చాన్స్ ఆ పార్టీకి పవన్ ఇవ్వదలచుకోలేదని అంటున్నారు. అందుకే ఆయన సీఎం సీట్లో చంద్రబాబే ఉంటారని నిండు అసెంబ్లీలో ప్రకటించారని అంటున్నారు ఆ విధంగా ఆయన ప్రకటించడం ద్వారా జనసైనికుల ఆశలను మొగ్గలోనే తుంచేశారు అని అంటున్నారు. అంటే తనకు ఇప్పట్లో సీఎం పదవి మీద ఆశ లేదని పవన్ చెప్పకనే చెప్పేశారు అని అంటున్నారు. ఏపీలో అభివృద్ధి ఒక ఎత్తు అయితే వైసీపీ రాజకీయంగా ఎలిమినేట్ అవడం మరో అంశంగా ఉందని అంటున్నారు. అందుకే ఏపీలో వైసీపీని తొక్కిపెట్టి ఉంచాలంటే కూటమితోనే సాధ్యమని పవన్ బలంగా నమ్ముతున్నారు. కూటమిలో లుకలుకలు ఉండకుండా ఉండాలంటే చంద్రబాబు నాయకత్వమే మేలు అన్నట్లుగా తానే మాట్లాడితే ఇక ఆ ఇబ్బందే ఉండదని భావించే ఆయన వ్యూహాత్మకంగా ఈ రకమైన ప్రకటన చేశారు అని అంటున్నారు. పవన్ అన్న దాని బట్టి చూస్తే చంద్రబాబు మరో పదేళ్ళు కొనసాగాలని అని అంటున్నారు. అంటే 2029 లో ఎన్నికలు కనుక జరిగితే మరోసారి వైసీపీ ఓటమి పాలు అయితే ఇక ఆ పార్టీ తట్టా బుట్టా సర్దుకోవడం ఖాయమని భావించే ఈ విధంగా ప్రకటించారు అని అంటున్నారు. ఆ తరువాత ఏపీలో రాజకీయం జనసేన టీడీపీల మధ్యనే ఉంటుందని ఆయన లెక్క వేస్తున్నారు అని అంటున్నారు. అయితే పవన్ వైసీపీని పొలిటికల్ గా ఎలిమినేట్ చేయాలన్న ఆలోచన మంచిదే అయినా అదే సమయంలో ఆయనను నమ్ముకున్న క్యాడర్ అలాగే బలమైన సామాజిక వర్గంలో కూడా ఇంతటి కోరిక ఉండాలి కదా అని అంటున్నారు. వారు పవన్ సీఎం అయితే చాలు అని చూస్తున్నారు. ఆ తరువాత సంగతి తరువాత అన్నట్లుగా భావిస్తున్నారు. మరి ఏపీకి వైసీపీ హానికరం అని ఎన్నికల ముందు చెప్పి ఒప్పించిన పవన్ ఇపుడు కూటమి లో అధికారం పంచుకుంటూ విపక్షంలో ఉన్న వైసీపీ అత్యంత ప్రమాదకరం అని ఒప్పించగలగాలి అలా చేస్తేనే ఏమైనా సాధ్యపడుతుందని అంటున్నారు. అయినా రాజకీయాలో పదవులే ప్రమాణం అనుకునే వారు ఉండే చోట జనసేన ఆలోచనలు అధినాయకత్వం వ్యూహాలకు ఎంతవరకూ మద్దతు దక్కుతుంది అన్నది చర్చగా ఉంది. ఈ ప్రకటన బూమరాంగ్ అయితే తిరిగి వైసీపీకే లాభం అవుతుందన్న మాట కూడా ఉంది. సో పవన్ ఎందుకు ప్రకటన చేశారు అని చర్చించుకునే వారు ఈ వ్యూహం ఉండొచ్చు అని ఊహాగానంగా ప్రచారం చేస్తున్నరు మరి ఇది నిజమా కాదా అన్నది కాలమే చెప్పాల్సి ఉంది

# మోడీ ఫాసిస్ట్ పాలనకు వ్యతిరేకంగా కార్మికులు, కర్షకులు సంఘటితంగా పోరాడాలి

## నేడు వేంకటేశ్వర స్వామి ఆలయంలో లక్ష బిల్వార్చన మహెూత్సవం ప్రత్యేక పూజలు అభిషేకాలు



రాజవొమ్మంగి, నవంబర్ 22 జనం రిపోర్టర్: అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో నైన్టీనైన్ బిల్డింగ్స్ రోడ్డు సమీపంలో కొలువై వున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో కొలువై ఉన్న శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి వారికి కార్తీక మాసాన్ని పురస్కరించుకుని స్వామి వారికి శనివారం ఉదయం 7.30 గంటలు నుండి ప్రత్యేక పూజలు,అభిషేకాలు లక్ష బిల్వార్చన (లక్షపత్రి పూజ)నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ కార్యక్రమం వేద పండితుల ఆధ్వర్యంలో గణపతి పూజ,ఏకాదశ రుద్రాభిషేకములు జరిపించడం జరుగుతుందని అనంతరం శ్రీ రామలింగేశ్వర స్వామి వారికి లక్ష బిల్వార్చన పూజ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో రుద్రాభిషేకములు చేయించుకొనేవారు అభిషేకములకు అవసరమైన పాలు,పెరుగు,ఇతర ద్రవ్యములు తెచ్చుకోవాలన్నారు లక్ష బిల్వార్చన పూజకు వాడే పూజా సామాగ్రి మొత్తం భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు అందజేస్తామన్నారు అనంతరం ఉదయం 11 గం.ల నుంచి అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు మరిన్ని వివరాలకు 9441385848 నెంబర్ ను సంప్రదించగలరని తెలియజేశారు

## తెలంగాణ బాలికల రెసిడెన్షియల్ స్కూల్ టీ జి ఆర్ ఎస్ (జి), హసన్‌పర్తిలో "మండల్ స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్" వేడుకలు



హసన్ పర్తి మండలం నవంబర్ 22 జనం రిపోర్టర్: జన విజ్ఞాన వేదిక (జెవివి), తెలంగాణా ఆధ్వర్యంలో "మండల్ స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్" నిర్వహించబడింది,జెవివి హనమకొండ జిల్లా, తెలంగాణ బాలికల రెసిడెన్షియల్ స్కూల్ (టీ జి ఆర్ ఎస్ (జి) హసన్‌పర్తి, హనుమకొండలో నిర్వహించారు ప్రజల కోసం సైన్స్ శాంతి కోసం సైన్స్ పురోగతి కోసం సైన్స్ స్వావ లంబన కోసం సైన్స్ అనే నినాదాలతో టెస్ట్ వేదిన్ ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా కిట్స్ వరంగల్ ఫిజికల్ సైన్సెస్ విభాగం, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ - జెవివి జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు డా.డి.ప్రభాకరాచారి జాతీయ సైన్స్ దినోత్సవం థీమ్ 2024 విక్షిత్ భారత్‌కు స్వదేశీ సాంకేతికతలు అనే అంశాన్ని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిచయం చేస్తూ హైలైట్ చేశారు.ఇది భారతదేశ శాస్త్రీయ పురోగతిలో స్వదేశీ ఆవిష్కరణల ప్రాముఖ్యతను కూడా నొక్కి చెబుతుంది.ఈ థీమ్ 2024 సంవత్సరానికి దేశ అభివృద్ధికి మరియు శ్రేయస్సుకు దోహదపడే స్వదేశీ సాంకేతికతల గురించి అవగాహన పెంచడానికి ప్రయత్నిస్తుంది అతను విద్యార్థులు మరియు ఉపాధ్యాయులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి మరియు పర్యావరణాన్ని రక్షించడానికి సెమినార్ ఇచ్చారు.అతను సెమినార్ ఇచ్చాడు మరియు నానో మెటీరియల్స్ మరియు వాటి అప్లికేషన్లపై దృష్టి సారించి విద్యార్థులు మరియు ఉపాధ్యాయులతో సంభాషించారు.మంచి ఆరోగ్యంతో వ్యవహరించడానికి మరియు వారి జీవితాల్లో ఆత్మగౌరవాన్ని సాధించడానికి స్థిరమైన ఉత్తమ పద్ధతులను కూడా అతను నొక్కి చెప్పాడు. వర్ధమాన విద్యార్థులు భవిష్యత్తు తరాలకు పర్యావరణాన్ని పరిరక్షించేందుకు, కాలుష్య నియంత్రణ చర్యలపై అవగాహన కల్పించేందుకు ప్రాముఖ్యతనివ్వాలి. విజ్ఞానం, నైపుణ్యం మరియు అభ్యాసంపై యాజమాన్యాన్ని పెంపొందించడానికి మొబైల్‌ల వినియోగాన్ని పాఠ్యపుస్తకాలను ఉపయోగించుకోవాలని ఆయన నిర్ధారించారు.ఈ సందర్భంగాప్రధానోపాధ్యాయు లు టిజిఆర్ఎస్(జి) కె.అశోక రెడ్డి అధ్యక్షోపన్యాసం చేశారు. హసన్‌పర్తి మండలానికి చెందిన ఎస్ పి ఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ఎల్లాపూర్, గ్రీన్‌వుడ్ హైస్కూల్, యర్రగట్టుగుట్ట, తెలంగాణ బాలికల రెసిడెన్షియల్ స్కూల్ - టీ జి ఆర్ ఎస్ (జి)- , హసన్‌పర్తి, జడ్ పి హెచ్ ఏ స్ (బాలికల) హసన్‌పర్తి మరియు జడ్ పి హెచ్ ఏస్ భీమారం అనే అయిదు స్కూల్ లు ఈ పరీక్షలో విజేతలుగా నిలిచాయి.70 కి పైగా పాఠశాలలు పాల్గొనగా 20 మంది ఉపాధ్యాయులు చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జెవివి కార్యవర్గ సభ్యులుగా డైనమిక్ ఉపాధ్యాయులు శ్రీమతి. సుమలత,ఎన్.అశోక్, కె.రాజగోపాల్, వి.లీలావతి, జి.అరుణ్కుమార్, కె.రాజకుమారి, పాషా, సారంగపాణి, విద్యార్థి నాయకులు, ఉపాధ్యాయులు, 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా దాస్యం పుట్టినరోజు వేడుకలు



హసన్ పర్తి మండలం నవంబర్ 22 జనం రిపోర్టర్: బిఆర్ఎస్ పార్టీ హన్మకొండ జిల్లా అధ్యక్షులు మాజీ చీఫ్ విప్ మాజీ వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ జన్మదినం పురస్కరించుకుని హన్మకొండ జిల్లా పార్టీ కార్యాలయంలో కెక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ హసన్ పర్తి మండల అధ్యక్షులు బండి రజినికుమార్ మరియు జి డబ్ల్యూ ఎం సి 65 వ డివిజన్ యూత్ అద్యక్షులు దామెర సాగర్ మరియు పార్టీ శ్రేణులు దాస్యం అభిమానులు పాల్గొనడం జరిగింది

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జ్ పామేన భీమ్ భరత్..!!




వికారాబాద్ జిల్లా ప్రతినిధి : చేవెళ్ల నవంబర్ 22 (జనం రిపోర్టర్): చేవెళ్ళ నియోజక వర్గం ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరమని తెలంగాణ రాష్ట్రంలోని నిరుపేద కుటుంబాలకు సీఎం రేవంత్ రెడ్డి ఆపద్బాంధవుడు అని చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జ్ భీమ్ భరత్ అన్నారు.... శుక్రవారం వారి స్వగృహంలో సీఎం సహాయనిది చికిత్స కొరకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ రెడ్డిఆధ్వర్యంలో దరఖాస్తు చేసుకోగా మంజూరైన చెక్కులను బాధ్యత లబ్ధిదారుల కుటుంబాలకు ఇంచార్జ్ భీమ్ భరత్ అందజేశారు...




ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పూర్తి భరోసా కల్పిస్తుందని అన్నారు సీఎం సహాయనిధి ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా నిరుపేదల ప్రాణాలు నిలబడ్డాయని ప్రాణాపాయ స్థితిలో ఉన్న బాధితులకు కాపాడేందుకు ప్రభుత్వం చికిత్స కొరకు ఈ రుణాలను అందజేస్తుందని ఆయన తెలిపారు ప్రమాదవ సత్తు గాయపడిన బడుగు బలహీన మధ్యతరగతి పేదల కొరకు కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్య సేవలను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు........

## ఎస్ ఎల్ పద్మ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు




అమరచింత నారాయణపేట **/నవంబర్ 22(జనం రిపోర్టర్):** నారాయణపేట జిల్లా కేంద్రంలో ఎస్ ఆర్ గార్డెన్ లో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వర్గంగా కాశీనాథ్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు ,బలరాం సిపిఎం జిల్లా నాయకులు అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా వచ్చిన, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు ఎస్ ఎల్ పద్మ మాట్లాడుతూ నరేంద్ర మోడీ 10 సంవత్సరాల పరిపాలన ఎన్నికల వాగ్దానాలు విస్మరించి, అన్నదాత రైతన్నకు, సంపద సృష్టికర్త కార్మిక వర్గానికి మరణ శాసనం లిఖించాడని అన్నారు. ఉపాధి భద్రత అంటూ ప్రగల్భాలు పలికి దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలని బహిరంగంగా అమ్మేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రైతు పండించిన ధరకు గిట్టుబాటు ధర లేదు కానీ, నిత్యవసర సరుకుల ధరలను పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారని వారు తెలిపారు. మోడీ ప్రధానమంత్రి పదవి చేపట్టిన నాడు 50 లక్షల కోట్ల అప్పు ఉంటే నేడు 175 లక్షల కోట్లకు పెరిగిందని వారు అన్నారు. ప్రతి భారతీయ పౌరుడు పై లక్ష ఇరవై ఐదువేల రూపాయలు అప్పు రుద్దిందని తెలిపారు. పెద్ద నోట్ల రద్దుతో అవినీతి, తీవ్రవాద నిర్మూలన అంటూ ఉపన్యాసాలు దంచి, నేడు నల్లధనాన్ని పెంచి, కార్పోరేట్ కనుసన్నుల్లో పాలన కొనసాగిస్తున్నాడని వారు ఆరోపించారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. బడా పారిశ్రామికవేత్తల ముసుగులో ప్రజా సంపదను కొల్లగొడుతున్న వారికి మోడీ అండగా నిలుస్తున్నారని ఈ తొమ్మిది సంవత్సరాల్లో బిజెపి 13 లక్షల 86 వేల రూపాయలు పారిశ్రామికవేత్తలకు రుణమాఫీ ప్రకటించి, కార్మికుల కనీస వేతనం అమలు చేయకపోవడం దుర్మార్గమని వారు అన్నారు.దేశ సంపద లో 40 శాతం సంపద ఒక్క శాతం మంది చేతిలో కేంద్రీకృతమై ఉందని ఆయన తెలిపారు. ప్రజలపై పన్నుల భారం, కార్పొరేట్లకు భారీ నజరాణాలు ప్రకటించి, కార్మిక , కర్షకులకు కన్నీళ్లు మిగిల్చిన మోడీని చరిత్ర క్షమించదని ఆయన హెచ్చరించారు. ప్రపంచంలోని 191 దేశాల జాబితాలో భారత దేశ పరిస్థితి ఆకలిలో107, పర్యావరణంలో 180 స్థానంలో ఉండడానికి మోడీ ప్రజా వ్యతిరేక విధానాలే కారణమని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను, వ్యవసాయ వ్యతిరేక మూడు నల్ల చట్టాలను మోడీ సర్కార్ వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలకు నిధుల కోత విధిస్తూ, ప్రజల్ని సమస్యల సుడిగుండంలో నెట్టివేస్తూ, మత భావోద్వేగాలను రెచ్చగొడుతున్నారని వారన్నారు. కార్మిక వర్గం ఐక్యంగా మోడీ కుట్రల్ని ఓడించాలని, 2024 నవంబర్ 26 న జరిగే దేశవ్యాప్త నిరసన కార్యక్రమంలో కార్మికులు కర్షకులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి బి.రాము, సిపిఎం జిల్లా కార్యదర్శి, వెంకట్రాం రెడ్డి, రైతులు కార్మికులు ప్రజలు మోడీ ఫాసిస్ట్ విధానానికి వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు, గోపాల్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు ఎం సలీం, బోయిన్పల్లి రాము, టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు కిరణ్, రైతు సంఘం కార్యదర్శి అంజిలయ్య గౌడ్, టి యు సి ఐ జిల్లా కార్యదర్శి బి నరసింహ, ఏఐపీకేఎంఎస్ జిల్లా కార్యదర్శి ప్రశాంత్, ఏఐపీకేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బాలకృష్ణ, హాజీమలాంగ్, వెంకట్ రెడ్డి, పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు ఈశ్వర్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జోషి , సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ టౌన్ కార్యదర్శి కెంచ నారాయణ సయాకార్యదర్శి అంజి, నారాయణ, చెన్నప్ప, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ టౌన్ నాయకులు రామకృష్ణ, శివాజీ,వై ఎఫ్ జిల్లా కార్యదర్శి మహ్మద్ అలీ, పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్ ఎస్ఎఫ్ఐ, జిల్లా కార్యదర్శి నరహరి, తోపాటు రైతులు, కూలీలు, కార్మికులు పాల్గొన్నారు.



## రైతు సేవ కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు

పొన్నూరు నవంబర్ 22. జనం రిపోర్టర్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ఆధ్వర్యంలో రైతు సేవా కేంద్రాల ద్వారా ఏడాది ధాన్యం కొనుగోలు ప్రారంభిస్తున్నట్లు పొన్నూరు ఏ డి ఏ రామకోటేశ్వరి తెలిపారు. శుక్రవారం పొన్నూరు వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో దేగల వెంకట్రామయ్యతో కలిసి మీడియాతో మాట్లాడారు. 2024- 25 ఖరీఫ్ ధాన్యం సేకరణకు నిబంధనలకు లోబడి రైతులు రైతు సేవా కేంద్రాలలో తమ దిగుబడులను విక్రయించుకోవాలని సాధారణ రకం ( కామన్) క్వింటాళ్లకు రూ 2300, 75 కేజీలు రూ.17 25, గ్రేడ్ 'ఏ' రకం రూ. 23 20, 75 కేజీ లు రూ. 1740 నికర ధరగా ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. భారత ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలకు లోబడి ఉన్న ధాన్యాన్ని మాత్రమే రైతుల వద్ద నుండి కొనుగోలు చేయబడునని తెలిపారు. అలాగే రైతులు ఈ పంట నమో దు చేసుకొని ఈ కేవైసీ పూర్తి అయిన రైతులు తమ ధాన్యాన్ని విక్రయించుటకు సిద్ధమైన రైతుల వద్ద నుంచి మాత్రమే ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. సబ్ డివిజన్ పరిధిలోని రైతులు అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## మారేడుబాకలో ఫ్యామిలీ డాక్టర్ మెడికల్ క్యాంపు




రాజవొమ్మంగి, నవంబర్ 12 జనం రిపోర్టర్: అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జడ్డంగి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం పరిధిలోని మారేడుబాకలో శుక్రవారం డాక్టర్ నాగార్జున ఆధ్వర్యంలో ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరం నిర్వహించారు ఈ వైద్య శిబిరంలో 67 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు ఈకార్యక్రమంలో నాగార్జున మాట్లాడుతూ వ్యాధులు నివారణ చర్యల్లో భాగంగా దోమ తెరలు వాడాలని తెలిపారు చలికాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది చిన్నాయమ్మ, సరస్వతి,నూకరత్నం, రాజులమ్మ,104డిఇఓ శ్రీనివాస్,పైలెట్ శివ కనకరాజు అంగన్వాడీలు,ఆశాలు తదితరులు పాల్గొన్నారు

## అయ్యప్ప పడిపూజ కార్యక్రమాలలో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మరియు స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి/ చేవెళ్ల నవంబర్ 22 (జనం రిపోర్టర్): చేవెళ్ల మండలం రామన్నగూడెం గ్రామంలో దయాకర్ మరియు షాబాద్ మండలం సీతారాంపూర్ గ్రామంలో ఉప సర్పంచ్ కటిక సందీప్



ఏర్పాటుచేసిన అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమలలో పాల్గొన్న మాజీ మంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి మరియు ఎమ్మెల్యే కాలే యాదయ్య అనంతరం సీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమలాలో పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి , మాజీ జడ్పీటిసి పట్నం అవినాశ్ రెడ్డి ప్రజలు, అయ్యప్ప స్వాములు ,భక్తులు పాల్గొన్నారు.

## నాకు సారా తయారీ కేంద్రాలపై ఎక్సైజ్ అధికారులు దాడులు

### 200 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం



రేపల్లె నవంబర్ 22 జనం రిపోర్టర్: అసిస్టెంట్ కమీషనర్ అఫ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్, ఎన్ఫోర్స్మెంట్ వింగ్ ,ఒంగోలు వారి ఆదేశాల మేరకు నిజాంపట్నం మండలంలోని దిండి పంచాయతిదు పరిధి గల జంపనివారిపాలెం గ్రామ పరిసర ప్రాంతాలలో నాటు సారా కాస్తున్నారని వచ్చిన సమాచారం మేరకు స్థానిక నగరం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సీఐ మార్టురి శ్రీరామ్ ప్రసాద్ శుక్రవారం వారి సిబ్బందితో కలిసి జంపనివారిపాలెం ప్రాంతానికి దక్షిన దిశగా 2 కిలోమీటర్ల దూరం లో గల మడ అడవులలో దాడులు నిర్వహించగా ఒక ప్రాంత%శీ%లో నాటు సారా తయారీ కోసం దాచి ఉంచిన మొత్తం 200 లీటర్ల బెల్లం ఊటను కనుగొని ధ్వంసం చేసినట్లు నగరం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సీఐ చెప్పారు. అదేవిదంగా నాటు సారా తయారీ కోసం ఏర్పాటు చేసిన ఒక నాటు సారా బట్టీను ధ్వంసం చేసినట్లు అయన తెలిపారు. నాటు సారాని తాయారు చేసే మరియు అమ్మే వ్యక్తుల పై నిరంతర నిఘా ఉంటుంది కనుక నాటు సారా తయారీ గురించి అమ్మకాల గురించి మీకు ఏమైనా కొత్త సమాచారం తెలిసిన యెడల ఈ క్రింది నెంబరు కు తెలియజేయగలరు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని అయన తెలియజేశారు. అంతే కాకుండా నిజాంపట్నం మండలంలో నల్లబెల్లంను నాటు సారా తయారీదారుడికి అమ్మేవారిపై కూడా ప్రత్యేక దృష్టి కేంద్రికరించామన్నారు.గతంలో నాటు సారాని అమ్మినవారిపైన మరియు వారికీ సహకరించిన వారిపై కొన్ని బైండ్ ఓవర్ కేసులు నమోదు చేసామని అదే విదంగా నాటు సారా తయారిదారులపై బైండ్ ఓవర్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈ దాడులలో కానిస్టేబుల్ కే. వెంకట రమణ,కే.శ్రీనివాసరెడ్డి,కే మధు సూదన్ రావు మరియు స్టేషన్ డ్రైవర్ పి.భాస్కర్ పాల్గొన్నారు. సమర్పించినవారు

## రెండు జంటలకు వివాహాలు జరిపించిన మాజీ మేయర్



నిజామాబాద్ ప్రతినిధి **/నవంబర్ 22(జనం రిపోర్టర్):** నిజామాబాద్ మొట్టమొదటి మేయర్ ధర్మపురి సంజయ్ తన పుట్టినరోజు సందర్భంగా ప్రతి సంవత్సరం లాగే శుక్రవారం తన పుట్టినరోజు వేడుకల్లో భాగంగా 2 జంటలకు వివాహం జరిపించి తన ఇంట్లో భోజనాలు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా ప్రతి ఏటా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు నిరుపేదలకు అండగా ఉంటూ వారికి తనకు తోచిన సహాయాన్ని ఎల్లవేళలా చేయడానికి సిద్ధంగా ఉంటానని అన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం

రేపల్లె **/నవంబర్ 22(జనం రిపోర్టర్):** మరమ్మత్తుల దృశ్య రైల్వే స్టేషన్ నుండి ఏటీఎం వరకు శనివారం విద్యుత్కు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ అధికారులు తెలియజేశారు పేటేరు33/11%ఎజ% సబ్ స్టేషన్ నుండి రైల్వే స్టేషన్ వరకు అనగా ఆర్డిఓ ఆఫీస్, రైల్వే స్టేషన్ ఏరియా, పెద్ద మసీదు, పేటేరు రోడ్డు వరకు మరియు పోస్ట్ ఆఫీస్ రోడ్డు ఉ ఆదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుంది కనుక వినియోగదారులు గమనించి సహకరించవలసిందిగా పట్టణ ఏఈ ఏ శివనాగిరెడ్డి తెలుగు చూశారు వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు

## రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఆర్మూర్ నారాయణ హైస్కూల్ విద్యార్థి రిషీ ఆత్రేయ ఎంపిక




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి **/నవంబర్ 22(జనం రిపోర్టర్):** ఈ నెల 23 నుండి 25 వరకు మెదక్ జిల్లాలోని మాసాయిపేట్ జడ్పీ హెచ్ఎస్ ఉన్నత పాఠశాల లో జరుగుతున్న 9వ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ బాయిర ఛాంపియన్ షిప్ కు ఆర్మూర్ నారాయణ హై స్కూల్ విద్యార్థి రీషీ అత్రేయ జిల్లా ఎంపికైనట్లు పాఠశాల పి. ఈ.టి.లు మోహన్, మీనా తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థిని తెలంగాణ నారాయణ పాఠశాల జిఎం గోపాల్ రెడ్డి, నిజామాబాద్ జోన్ ఏజీఎం శివాజీ , ప్రిన్సిపల్ రజనీ కుమారి , ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# 3.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ పూర్తి

### రైతుల ఖాతాల్లో బోనస్ డబ్బులు జమ
### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి
### నందిపేట, డొంకేశ్వర్ లో కొనుగోలు కేంద్రాలు పరిశీలన



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, **/నవంబర్ 22(జనం రిపోర్టర్):** ఖరీఫ్ -2024 సీజన్ కు సంబంధించి కొనుగోలు కేంద్రాలు ద్వారా జిల్లాలో ఇప్పటివరకు 3.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించడం జరిగిందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. డిసెంబర్ మొదటి వారం లోపు ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పూర్తయ్యే అవకాశాలు ఉన్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. నందిపేట మండల కేంద్రంతో పాటు డొంకేశ్వర్ గ్రామంలో సహకార సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. కేంద్రాలలో మౌలిక సదుపాయాలను, రైతులు తరలించిన ధాన్యం నిల్వలను పరిశీలించారు. కాంటా సందర్భంగా ఒక్కో బస్తాలో ఎంత ధాన్యం తూకం చేస్తున్నారు, బస్తాలపై కొనుగోలు కేంద్రం వివరాలు, ధాన్యం రకం తదితర వివరాలను పొందుపరుస్తున్నారా లేదా అన్నది గమనించారు. రైస్ మిల్లుల వద్ద తరుగు పేరిట ఏమైనా కోతలు విధిస్తున్నారా అని ఆరా తీయగా, ఈ సీజన్లో ఇప్పటివరకు ఎక్కడ కూడా ఎలాంటి కోతలు అమలు చేయడం లేదని రైతులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. రవాణా పరంగా కూడా ఎలాంటి ఇబ్బందులు లేవని, ధాన్యం లోడింగ్, అన్ లోడింగ్ సజావుగానే జరుగుతోందని సంతృప్తి వెలిబుచ్చారు. కొనుగోలు కేంద్రాలు వద్ద రైతులు నిరీక్షించకుండా క్రమపద్ధతిలో ధాన్యం బస్తాలను తూకం జరిపించాలని, వెంటదివెంట ఆన్లైన్ లో వివరాలు నమోదు చేయాలని కలెక్టర్ నిర్వాహకులను ఆదేశించారు. సన్న ధాన్యానికి సంబంధించి సంపూర్ణ వంటి రకాలను సైతం మండల వ్యవసాయ అధికారి ధృవీకరణతో ఫైన్ వెరైటీ కింద కొనుగోలు చేయవచ్చని సూచించారు. జిల్లాలో ఈసారి 670 పైచిలుకు కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతంగా జరిపిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే మూడున్నర లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, నిర్దేశిత రైస్ మిల్లులకు తరలించామన్నారు. నిర్ణీత గడువులోపు రైతులకు బిల్లుల చెల్లింపులు జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరుపుతున్నామని, సన్నలకు రూ. 500 చొప్పున బోనస్ డబ్బులు సైతం రైతుల బ్యాంకు ఖాతాలలో జమ అవుతున్నాయని వివరించారు. ఎలాంటి ఇబ్బందులకు తావులేకుండా అందరి సహకారంతో జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియను సాఫీగా నిర్వహిస్తున్నామని అన్నారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్ తదితరులు ఉన్నారు.

### ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో
# విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన...



రామగుండం **/నవంబర్ 22(జనం రిపోర్టర్):** రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఆదేశాల మేరకు, సైబర్ క్రైమ్ ఏసీపీ వెంకటరమణ ఉత్తర్వుల ప్రకారం, ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల బాయ్స్ గోదావరిఖని లో విద్యార్థులకు సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ కృష్ణమూర్తి మాట్లాడుతూ..ఈ ఆధునిక టెక్నాలజీ కాలంలో సెల్ ఫోన్ వినియోగం పెరిగిపోయిందని అన్నారు. ప్రతినిమిషం సెల్ ఫోన్ లేనిది ఏ పని చేయలేకపోతున్నామని, ప్రతిదీ కూడా సెల్ ఫోన్ తోనే లింక్ ఉండడంతో మన సెల్ ఫోన్ నెంబర్ కూడా మన బ్యాంక్ అకౌంట్, పాన్ కార్ట్, ఆధార్ కార్డు, పెన్షన్, పౌరసరఫరాల వినియోగానికి సంబంధించి అన్ని విధాలుగా మన సెల్ ఫోన్ నెంబర్ అవసరం ఉంటుందని అన్నారు. దాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు మనకు ఏదో లేనిపోని ఆశలు చూపించి అదేవిధంగా కొత్తగా పెళ్లి కార్డ్స్ ఏపీకె ఫైల్స్, డిజిటల్ అరెస్ట్ అని సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు. సైబర్ నేరాల పట్ల, ర్యాగింగ్, సైబర్ క్రైమ్, మత్తు పదార్థాలు డ్రగ్స్ వంటి తదితర అంశాల పై యువత, విద్యార్థునులకు పూర్తిగా అవగాహన కలిగి ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఇటీవల కాలంలో మహిళలు పిల్లలను టార్గెట్ చేసుకొని సైబర్ నేరాలు పెరుగుతున్నాయని అన్నారు. యువత ఇంటర్నెట్ పరిమితికి మించి వాడకూడదని,



సైబర్ నేరగాళ్లు రోజుకో రీతిలో ప్రజలను మోసం చేసి డబ్బులను కాజేస్తున్నారని అన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు మీకు ఫోన్ చేసి మీ ఏటీఎం, పిన్ నెంబర్ , సీవీవీ, బ్యాంకు ఖాతా తదితర వివరాలు కోరితే ఇవ్వరాదన్నారు. ఎవరైనా మీకు లాటరీ తగిలింది, కొంత డబ్బును సూచించిన బ్యాంకు ఖాతాలో జమచేయాలని ఫోన్ కాల్ వచ్చినా, ఏ విధంగా అయినా మీరు మీ బ్యాంకు ఖాతా నుండి డబ్బును కోల్పోతే వెంటనే సమీప పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎలాంటి ఆపద సమయంలో సైబర్ నేరాల పట్ల, టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి లేదా 100 లకు ఫోన్ చేసి పోలీసుల సేవలు పొందాలని సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక సిబ్బంది, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ లో సర్వే వివరాల నమోదులో తప్పిదాలు చేయొద్దు

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



నిజామాబాద్, జిల్లా ప్రతినిధి జనం రిపోర్టర్ నవంబర్ 22 : ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల స్థితిగతులను విశ్లేషించేందుకు వీలుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటి సమగ్ర సర్వే సందర్భంగా సేకరించిన వివరాలను ఆన్లైన్ లో నిక్షిప్తం చేసే విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. నందిపేట మండల పరిషత్ కార్యాలయాన్ని కలెక్టర్ శుక్రవారం సందర్శించి, ఇంటింటి సర్వే ద్వారా సేకరించిన వివరాలను ఆపరేటర్లు ఆన్లైన్లో నమోదు చేస్తున్న తీరును పరిశీలించారు. ఒక్కో దరఖాస్తు వివరాలను ఆన్లైన్లో నిక్షిప్తం చేసేందుకు ఎంత సమయం పడుతోందని కలెక్టర్ ప్రశ్నించగా, సుమారు 15 నిమిషాల వ్యవధి అవుతోందని ఆపరేటర్లు తెలిపారు. ఎన్యూమరేటర్, సూపర్వైజర్ల లింక్ ను జతపరుస్తూ, వివరాలను ఆన్లైన్లో నమోదు చేస్తున్నామని అన్నారు. నిబంధనలను పక్కాగా పాటిస్తూ, అన్ని వివరాలను ఆన్లైన్లో జాగ్రత్తగా నమోదు చేయాలని కలెక్టర్ హితవు పలికారు. త్వరితగతిన ఆన్లైన్ నమోదు ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలని, శిక్షణ సందర్భంగా సూచించిన అంశాలను తు.చ తప్పకుండా పాటించాలన్నారు. ఎలాంటి పొరపాట్లు, తప్పిదాలకు ఆస్కారం లేకుండా చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించాలని సూచించారు. ఆన్లైన్లో వివరాలు నమోదు సందర్భంగా క్షేత్రస్థాయిలో ఇబ్బందులు ఎదురైనా, సాంకేతికపరమైన సమస్యలు ఏవైనా ఉత్పన్నం అయితే, వెంటనే అధికారుల దృష్టికి తేవాలన్నారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, స్థానిక అధికారులు ఉన్నారు.

# బహిరంగ మలవిసర్జన సామాజిక దురాచారం

### -దుర్గంలో ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం





నార్పల **/నవంబర్ 22(జనం రిపోర్టర్):** మండలం పరిధిలోని దుర్గం గ్రామంలో సర్పంచ్ సాకే. రామాంజనేయులు ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ మరుగుదల దినోత్సవం, ఫ్రైడే డ్రైడే సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపీడీవో గంగావతి, ఈఓఆర్డి శైలజ రాణి, గ్రామీణ తాగునీటి ఏఈ జనార్ధన్ హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి మరుగుదొడ్ల ఉపయోగాన్ని, ప్రాధాన్యతను తెలిపారు. బహిరంగ మలవిసర్జన ఒక సామాజిక దురాచారమని తెలిపారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను ఉపయోగించాలని, వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రతను కాపాడుకున్నప్పుడే ఆరోగ్యంగా జీవించగలమని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వీఆర్వో మౌనిక, హెచ్ఎం నాగార్జున రెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ మహేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

### పిడిఎస్‌యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో
# అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి **/నవంబర్ 22(జనం రిపోర్టర్):** కబ్జా అయిన తెలంగాణ యూనివర్సిటీ భూములను స్వాధీనం చేసుకొని, కబ్జాదారుల నుండి రక్షించాలని, యూనివర్సిటీ చుట్టూరా ప్రహరీగోడ నిర్మించుటకై తగు చర్యలు తీసుకోవాలని పిడిఎస్‌యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ, విద్యార్థులు, విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు 2006లో ఐక్యంగా పోరాడితే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం డిచ్‌పల్లిలో తెలంగాణ యూనివర్సిటీని ఏర్పాటు చేసిందన్నారు. 574 ఎకరాల భూములను అప్పటి ప్రభుత్వం యూనివర్సిటీకి కేటాయించారన్నారు. తే.యు. భూముల్లో 54 ఎకరాలను తమ సొంత భూములని కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు తప్పుడు రికార్డులతో భూమిని కాజేయాలని చూస్తే, అప్పటి మంత్రి సుదర్శన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ వరప్రసాద్‌లు సీరియస్ గా స్పందించి రియల్ ఎస్టేట్ వ్యాపారులకు వత్తాసు పలికిన ఎమ్మార్వో రవికుమార్‌ను సస్పెండ్ చేశారన్నారు. ఈ భూములను దక్కించుకోవాలని రియల్ ఎస్టేట్స్ వ్యాపారులు కోర్టుకు వెళితే కోర్టు సైతం తెలంగాణ యూనివర్సిటీకి అనుకూలంగా తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. కానీ ఈ 54 ఎకరాల తె.యూ. భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారుల, కబ్జాదారుల నుండి కాపాడి పూర్తిస్థాయిలో తెలంగాణ యూనివర్సిటీకి అప్పగించాలని కోరారు. ఈ కేసులో ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని యూనివర్సిటీ భూమిని పరిరక్షించేలా తగు చర్యలు తీసుకోవాలని, ఇందుకు జిల్లా కలెక్టర్‌గా బాధ్యత తీసుకోవాలని కోరినారు. అదేవిధంగా భూమిని స్వాధీనపర్చుకొని, యూనివర్సిటీ చుట్టూరా ప్రహరీగోడ నిర్మించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరినారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు తరుణ్, మహేష్, సృజన్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి :ఎస్సై సురేష్



అమరచింత వనపర్తి **/నవంబర్ 22(జనం రిపోర్టర్):** సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు పూర్తి అవగాహన కలిగి ఉండాలని అమరచింత ఎస్సై సురేష్ అన్నారు. శుక్రవారం వనపర్తి జిల్లా అమరచింత మండలంలోని పామిరెడ్డిపల్లి శివారులో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఎస్ఐ సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై సురేష్ బాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ సమాజంలో సైబర్ నేరాలు పెరిగిపోయాయని అన్నారు వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు మీ తల్లిదండ్రుల సెల్ఫోన్ తీసుకొని ఆన్లైన్ గేమ్ లు ఆడవద్దని సూచించారు. సెల్ ఫోన్ కు వచ్చిన అపరిచితుల కాల్ లిఫ్ట్ చేయరాదన్నారు. అపరిచితులు ఓటీపీ అడిగితే చెప్పరాదని ఓటీపీ చెప్పడం వల్ల మీ తల్లిదండ్రుల బ్యాంకు ఖాతాలు ఖాళీ అవుతాయని అన్నారు. అమ్మాయిలకు ఎవరినుండైనా వేధింపులు ఎదురవుతే పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలన్నారు. అత్యవసర సమయంలో అమరచింత పోలీస్ స్టేషన్ సంప్రదించే రక్షణ పొందాలని ఎస్ఐ సూచించారు ఈ కార్యక్రమంలో ఎస్సై తో పాటు పాఠశాల ఎస్ఓ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరు సార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా పని చేసిన కొప్పుల ఈశ్వర్ పై ఏ హెూదాతో విమర్శలు చేసావు.... డిప్యూటీ మేయర్ అభిషేక్ రావు, అచ్చ వేణు....




రామగుండం **/నవంబర్ 22(జనం రిపోర్టర్):** అధికార పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో తిరుగుబాటు తప్పదని, ప్రజల బుద్ధి చెప్పే రోజులు వచ్చాయని డిప్యూటీ మేయర్ అభిషేక్ రావు, అచ్చ వేణులు అన్నారు. శుక్రవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ... ఆరు సార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా పని చేసిన కొప్పుల ఈశ్వర్ పై ఏ హెూదాతో విమర్శలు చేసావని వారు ప్రశ్నించారు. రామగుండం నియోజకవర్గంలో ప్రజలను మభ్యపెడుతూ కూల్చడమే తప్ప అభివృద్ధి ఏమి జరగడం లేదని అన్నారు. అసలు ఎందుకు కూల్చివేతలు చేస్తున్నారో అధికారులకే తెలియదని, కనీసం దీనిపై మీకు అయిన పూర్తి అవగాహనా ఉందా అని ప్రశ్నించారు. అంతే కాకుండా కేవలం రామగుండంలో కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. మీడియా సమావేశంలో అసలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏం మాట్లాడుతున్నారో అర్థం కానీ పరిస్థితి నెలకొంటుదన్నారు. ఎటువంటి ప్రణాళికలు లేకుండానే కూల్చివేతలు చేయడం ఏంటని ప్రశ్నించారు. మాజీ మంత్రి రాజకీయాల్లోకి వచ్చినప్పుడు అసలు నువ్వు ఏ స్థాయిలో ఉన్నవో ఆలోచించుకోవాలని అన్నారు. మరో సరి ఇలాంటి ఆరోపణలు చేయడం మానుకోవాలని వారు సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో కార్పొరేటర్లు బాదే అంజలి, గాదం విజయ, కృష్ణవేణి, నారాయణదాసు మారుతీ. గోపు ఐలయ్య యాదవ్, నూతి తిరుపతి, మెతుకు దేవరాజ్, తోకల రమేష్, సట్టు శ్రీనివాస్, యాసర్ల తిమోతి, అవునూరి వెంకటేష్, ఇరుగురాళ్ల శ్రావణ్, సమ్మెట స్వప్న, సంధ్యారెడ్డి, గడ్డం నారాయణ, ఐలయ్య, ఈదునూరి శంకర్, ఈదునూరి పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

### 26న రంపచోడవరం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద
# ధర్నా విజయవంతం చేయండి

### ప్రజా సంఘాల ఐక్యవేదిక పిలుపు.



రాజవొమ్మంగి, నవంబర్ 22 జనం రిపోర్టర్:కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలపై సంయుక్త కిసాన్ మోర్చా,కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపుమేరకు దేశవ్యాప్త నిరసనలో భాగంగా ఈనెల 26న రంపచోడవరం సబ్ కలెక్టరేట్ కార్యాలయం వద్ద చేపట్టే ఆందోళనను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర నాయకులు జి బేబీరాణి, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోతా రామారావు,ప్రజా సంఘాల నేతలు పిలుపునిచ్చారు.శుక్రవారం స్థానిక తాపీ మేస్త్రి సమావేశ భవనంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి రామరాజు అధ్యక్షతన జరిగిన ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో నిరసనపై సమీక్ష, గ్రామీణ ప్రాంతాల్లో ప్రచార కార్యక్రమాలపై చర్చించారు.నిరసనలో రైతులు,కార్మికులు, కూలీలు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని బేబీరాణి కోరారు. పార్లమెంట్ సాక్షిగా దేశ ప్రధాని ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని,44 కార్మిక చట్టాలను రద్దుచేసి తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్సును వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సమావేశంలో అంగన్వాడి,ఆశ,గిరిజన సంఘం సిఐటియు, డివైఎఫ్ఐ ఇతర ప్రజా సంఘాల నాయకులు.టి శ్రీను,కె జగన్నాథం,ఎం రమేష్,కె వెంకటలక్ష్మి, సిహెచ్ కుమారి, సత్యవతి,వీరలక్ష్మి, సూర్యకుమారి,లక్ష్మి శ్రీ, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయుల నడుమ ఘనంగా జక్కా వర్ధంతి వేడుక



పొన్నూరు నవంబర్ 22. జనం రిపోర్టర్: దివంగత కాంగ్రెస్ సీనియర్ నాయకులు జక్కా శ్రీనివాస్ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం గుంటూరు జిల్లా పొన్నూరు మండలం కసుకర్రు గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం ఆత్మీయుల మధ్య ఘనంగా జరిగింది. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ప్రముఖులు , క్రీడాకారులు పాల్గొని జక్కా చిత్రపటానికి నివాళులు అర్పించి జక్కా శ్రీనివాస్ తో తమకున్న అనుబంధాన్ని పంచుకున్నారు. నిడుబ్రోలు జెడ్పి హైస్కూల్ 82 బ్యాచ్ మిత్రులు తమ ఆత్మీయునికి ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ కాంగ్రెస్ నాయకులు కోట్ల శ్రీను, జమీర్, జిల్లా కాంగ్రెస్ శ్రేణులతో పాటుగా అన్ని పార్టీల నాయకులు వివిధ హెూదాల్లోని అధికారులు పాల్గొని నివాళులర్పించారు.

### వేద మంత్రోచ్చారణల మధ్య మహాగణపతి
# సుబ్రహ్మణ్యేశ్వర విగ్రహాల ప్రతిష్ఠ





నార్పల **/నవంబర్ 22(జనం రిపోర్టర్):** మండల కేంద్రంలోని శ్రీ తిక్క స్వామి ఆలయ ప్రాంగణంలో వెలసిన శ్రీ చక్ర శ్రీనివాస ఆలయంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య మహాగణపతి, సుబ్రహ్మణ్యేశ్వర విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో వేద పండితులు నిర్వహించారు. రెండు రోజులుగా ఈ కార్యక్రమాలు నిర్వహణ జరిగింది. శుక్రవారం రోజు వేద పండితులు అగ్ని హెూమం ఏర్పాటు చేసి పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నార్పల సత్యనారాయణ రెడ్డి, నార్పల స్వాతిలత రెడ్డి, విగ్రహాల దాత జమ్మలమడుగు శ్రీకాంత్ రెడ్డి, మదమంచి ప్రతాప్ చౌదరి దంపతులు పాల్గొన్నారు. విగ్రహాల ప్రతిష్ఠా కార్యక్రమంలో వేద పండితులు మూల మంత్ర హెూమం, మహా మంగళ హారతి, మహా పూర్ణాహుతి తోపాటు పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తాదులు హాజరయ్యారు. ఆలయ నిర్వహణ సభ్యులు గవ్వల సుబ్బయ్య, జేవల్ సుధాకర్ పాల్గొన్నారు.

# నూతన ఉపాధ్యాయుల నుండి డబ్బులు వసూలు చేస్తున్న కొడంగల్ ఎస్ టి ఓ పై చర్యలు తీసుకోవాలి టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ వెంకటరత్నం డిమాండ్..!!

వికారాబాద్ జిల్లా ప్రతినిధి: కొడంగల్ **/నవంబర్ 22(జనం రిపోర్టర్):** కొడంగల్ నియోజకవర్గంలోని దౌల్తాబాద్,బొమ్రాజ్ పెట్, దుద్యాల, మండలంలో నూతనంగా పొందిన ఉపాధ్యాయుల నుండి డీఎస్సీ2024 ద్వారా కొత్తగా నియామకమైన ఉపాధ్యాయుల నుండి కొడంగల్ ఎస్ టి ఓ శాఖపరమైన చర్యలు తీసుకోవాలని టి యస్ యుటిఎఫ్ వికారాబాద్ జిల్లా %శ్రీ%అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి సిహెచ్ వెంకటరత్నం, ఎ రాములు జిల్లా ఖజానా అధికారి (డి.టి.ఓ )కు ఫిర్యాదు చేశారు కొడంగల్ ఎస్ టి ఓ పరిధిలోని దౌల్తాబాద్, కొడంగల్ ,బొమ్రాస్పేట్ దుద్యాల మండలాలలో నూతనంగా నియామకం పొందిన ఉపాధ్యాయుల నుండి స్కూల్ కాంప్లెక్స్, ప్రధానోపాధ్యాయులు బిల్లులు నిర్వహించే సీఆర్పీలు ఉపాధ్యాయులు అక్రమంగా నూతనంగా నియామకం పొందిన ఉపాధ్యాయుల నుండి ఒక్కొక్కరి నుండి 800 నుండి 1000 రూపాయల వరకు ఎస్ టి ఓ గారి పేరుతోవసూలు చేస్తున్నారని గారు వీరి అక్రమాల లను నివారించి సంబంధిత ఎస్ టి ఓ పై పాఠశాలల నుండి బిల్లులు నిర్వహిస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బసప్ప శీను తదితరులు పాల్గొన్నారు

# మోడీ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా నవంబర్ 26న. జరిగే నిరసన ప్రదర్శనలను జయప్రదం చేయండి.....

### ఐఎఫ్టీయు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ....



రామగుండం **/నవంబర్ 22(జనం రిపోర్టర్):** నరేంద్ర మోడీ సర్కార్, కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా నవంబర్ 26న. దేశవ్యాప్తంగా జరిగే నిరసన ప్రదర్శనల్లో భాగంగా పెద్దపల్లి లో జరిగే నిరసన ప్రదర్శన లో పాల్గొని జయప్రదం చేయాలని కోరుతూ ఐఎఫ్టీయు, ఏఐకేఎంఎస్ సంఘాల ఆధ్వర్యంలో అంతర్గాం మండల కేంద్రంలోని యూనియన్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఐఎఫ్టీయు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ మాట్లాడుతూ..నరేంద్ర మోడీ 10 సంవత్సరాల పరిపాలన ఎన్నికల వాగ్దానాలు విస్మరించి, అన్నదాత రైతన్నకు, సంపద సృష్టికర్త కార్మిక వర్గానికి మరణ శాసనం లిఖించాడని అన్నారు. ఉపాధి భద్రత అంటూ ప్రగల్భాలు పలికి దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలని బహిరంగంగా అమ్మేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు, బడా పారిశ్రామికవేత్తల ముసుగులో ప్రజా సంపదను కొల్లగొడుతున్న వారికి మోడీ అండగా నిలుస్తున్నారని, ఈ తొమ్మిది సంవత్సరాల్లో బిజెపి 13 లక్షల 86 వేల రూపాయలు పారిశ్రామికవేత్తలకు రుణమాఫీ ప్రకటించి, కార్మికుల కనీస వేతనం అమలు చేయకపోవడం దుర్మార్గమని దుయ్యబట్టారు,దేశ సంపద లో 40 శాతం సంపద ఒక్క శాతం మంది చేతిలో కేంద్రీకృతమై ఉందని ఆయన తెలిపారు. ప్రజలపై పన్నుల భారం, కార్పొరేట్లకు భారీ నజరాణాలు ప్రకటించి, కార్మిక , కర్షకులకు కన్నీళ్లు మిగిల్చిన మోడీని చరిత్ర క్షమించదని అన్నారు. ప్రపంచంలోని 191 దేశాల జాబితాలో భారత దేశ పరిస్థితి ఆకలిలో107, పర్యావరణంలో 180 స్థానంలో ఉండడానికి మోడీ ప్రజా వ్యతిరేక విధానాలే కారణమని అభిప్రాయం వ్యక్తం చేశారు.కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను, వ్యవసాయ వ్యతిరేక మూడు నల్ల చట్టాలను మోడీ సర్కార్ వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలకు నిధుల కోత విధిస్తూ, ప్రజల్ని సమస్యల సుడిగుండంలో నెట్టివేస్తూ, మత భావోద్వేగాలను రెచ్చగొడుతున్నారని, కార్మిక వర్గం ఐక్యంగా మోడీ కుట్రలను ఓడించాలని, 2024 నవంబర్ 26న. జరిగే దేశవ్యాప్త నిరసన కార్యక్రమంలో రైతు-కూలీలు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.ఇంకా ఈ సమావేశంలో ఐఎఫ్టీయు జిల్లా అధ్యక్షులు ఈ నరేష్, ఎడ్ల రవికుమార్, అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు మేరుగు చంద్రయ్య, టి రాజ కొమురయ్య, బొంతు ఆనంద్, సమ్మెట తిరుపతి, ఎల్ శంకర్, నరసయ్య.తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవితను కలిసిన రవీందర్ యాదవ్.

### రవీందర్ యాదవ్ ను ప్రత్యేకంగా అభినందించిన ఎమ్మెల్సీ కవిత.



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, **/నవంబర్ 22(జనం రిపోర్టర్):** భారాస ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఆ పార్టీ సీనియర్ నేత రవీందర్ యాదవ్ భేటీ అయ్యారు. శుక్రవారం ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కొద్ది సేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ ను ఎమ్మెల్సీ కవిత అభినందించారు. కేంద్రంపై పోరాడిన సమయంలోను, అరెస్ట్, రిలీజ్ అయిన ఘటనల్లోనూ ముందుండి పార్టీ కోసం పని చేసినందుకు ప్రత్యేకంగా అభినందించారు. ఎమ్మెల్సీ కవితను కేంద్రం కుట్ర పూరితంగా ఇబ్బందులకు గురి చేసిందని ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ అన్నారు. చివరికి న్యాయం గెలిచిందని తెలిపారు. ఎమ్మెల్సీ కవిత ధైర్య శాలి అని, కేంద్రం ఎన్ని ఇబ్బందులు పెట్టినా వెనక్కి తగ్గకుండా తెలంగాణ పౌరుషాన్ని చూపించిందని కొనియాడారు. త్వరలోనే భారాస మళ్లీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో గులాబీ పోరాటాలు ఉధృతంగా సాగనున్నట్లుగా వెల్లడించారు. ప్రజలు కేసీఆర్ పాలనకు, సీఎం రేవంత్ విధానాన్ని పోల్చి చూసుకుంటున్నారని, తిరుగుబాటు మొదలైందని చెప్పారు. హామీలు ఎగ్గొట్టిన రేవంత్ ను ప్రజలే గద్దె దించే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజల పక్షాన భారాస నిత్యం పోరాటం చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే వరకు అండగా నిలబడుతామని రవీందర్ యాదవ్ అన్నారు..

## పొన్నూరులో డ్రోన్ ద్వారా యాంటీ లార్వా పిచికారి..



పొన్నూరు నవంబర్ 22. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం నిడుబ్రోలు 14వ వార్డు రజక చెరువులో శుక్రవారం దోమల నివారణకు మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు డ్రోన్ ద్వారా యాంటీ లార్వా పిచికారి చేయించారు .చెరువులో పేరుకుపోయిన తూటికాడ ,నాచును తొలగించి యాంటీ లార్వ ముందును చెల్లించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దోమల నివారణకు పట్టణంలో ప్రధాన కాలువల్లో యాంటీ లార్వా మందులు పిచికారి చేయిస్తామని పేర్కొన్నారు. ప్రజలు తమ వ్యర్థాలను మురుగు కాలువల్లో, రోడ్లపై వెయ్యరాదని మున్సిపల్ సిబ్బంది వచ్చినప్పుడు తమ వ్యర్థాలను అందించాలని సూచించారు .

## ఈనెల 23, 24 తేదీలలో ప్రత్యేక ఓటరు నమోదు క్యాంపెనింగ్. అన్ని పోలింగ్ కేంద్రాలలో ఓటరు నమోదు.

### జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండే వారందరూ దరఖాస్తు చేసుకోవాలి. ఈ ఆర్ వో మరియు అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ , వికారాబాద్ 72. కొడంగల్ అసెంబ్లీ కాంసెన్సీ..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: నవంబర్ 22 (జనం రిపోర్టర్): ఎస్ ఎస్ ఆర్ -2025 ఓటరు నమోదు ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా రెండవసారి ఈనెల 23, 24 తేదీలలో (శనివారం, ఆదివారం) ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ నెల 9,10 తేదీలలో ప్రత్యేక ఓటరు కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, తిరిగి రెండవ సారి శని, ఆదివారాలు (తేదీ: 23... 24.. తేదీలలో జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో ఆయా పోలింగ్ కేంద్రాల బూత్ స్థాయి ఎన్నికల సిబ్బంది ఓటర్ నమోదు దరఖాస్తుల స్వీకరించనున్నట్లు తెలిపారు. 1 జనవరి 2025 నాటికి 18 సంవత్సరాలు నిండు యువతీ యువకులు ఓటరు నమోదు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. నూతన ఓటరు నమోదు (ఫారం 6) తోపాటు తప్పుల సవరణ, అడ్రస్ మార్పు(ఫారం 8), చనిపోయిన వారి పేర్లు జాబితా నుండి తొలగింపు కోసం (ఫారం 7) దరఖాస్తులు సైతం ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమంలో దరఖాస్తుల స్వీకరించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలుపెంచాలి

**సింగరేణిలో పెనాల్టీలు రద్దు చేయాలి...**

**సింగరేణిలో ఖాళీగా ఉన్న క్వార్టర్లను కాంట్రాక్ట్ కార్మికులకు కేటాయించాలి....**

**ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్....**



రామగుండం/నవంబర్ **22(జనం రిపోర్టర్):** సింగరేణి ప్రభుత్వ రంగ పరిశ్రమలో పనిచేస్తున్న 30 వేలమంది కాంట్రాక్టు కార్మికులు 56 డిపార్ట్మెంట్లలో పని కనీస సౌకర్యాలు కల్పించకుండా శ్రమ దోపిడీ చేస్తున్నారని అన్నారు. ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్, టీయుసిఐ (అనుబంధం) ఆధ్వర్యంలో ఆర్ జీవన్ డివిజన్లోని పవర్ హౌస్ కాలనీకాలనీ సివిక్ జోన్లో గేట్ మీటింగ్ జరిగింది. ఈసమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్, పాల్గొని మాట్లాడుతూ... సింగరేణిలో వేలకోట్ల రూపాయలు లాభాలు వస్తున్నాయన్నారు. ఈ లాభాలకు కారకులైన కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంపుదలలో కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు హామీ ఇచ్చి సంవత్సరం కావస్తుందన్నారు. కానీ కార్మికుల జీతాలు పెంచకపోవడం బాధాకరమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈకార్మికుల జీతాలు పెంచితే గవర్నమెంట్ బడ్జెట్ సపోర్ట్ అవసరం లేదన్నారు. కేవలం మాట సహాయమే అని గుర్తుచేశారు. సమానపనికి సమాన వేతనం, లేదా హెచ్పిసి, వేతనం 22 జీవో కి గెజిట్ ఏదో ఒకటి అమలు చేయాలన్నారు. సింగరేణిలో డ్యూటీకి రాకపోతే ఆప్ సెంట్ గా పరిగణించాలి కానీ, పెనాల్టీలు వేసి ముక్కు పిండి కార్మికుల జీతాల నుండి కట్ చేస్తున్నారని ఇదిదుర్మార్గపు చర్యఅన్నారు. వెంటనే పెనాల్టీలను రద్దు చేయాలన్నారు. బెల్ట్ క్లీనింగ్ కార్మికులకు సెమీస్కిల్డ్ వేతనాలు చెల్లించాలన్నారు. నర్సరీ కార్మికులకు కనీస వేతనాలు, సీఎంపిఎఫ్ వైద్యం తదితర చట్టబద్ధహక్కులు అమలు చేయాలన్నారు. లాభాల్లో వాటా 5 వేలరూపాయలు సోలార్ కార్మికులకు అందని ద్రాక్ష అయిందన్నారు. ఇంకా సులబ్, నర్సరీ తదితర కొన్ని డిపార్టు మెంటులలో కార్మికులకు ఇవ్వలేదన్నారు. వెంటనే కార్మికులకు లాభాల వాట చెల్లించాలన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం సింగరేణిలో డిపార్ట్మెంట్ స్థాయి అధికారులకు, ఈనెల 24 నుండి 30 తారీఖు వరకు వినతి పత్రాలు ఇవ్వాలని,1-డిసెంబర్ -24 నుండి, 5 తారీకు వరకు కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇవ్వాలని, ఐదు నుండి 10 వరకు జిఎం పిఓ కార్యాలయం ముందు ధర్నాలు జరిపి వినతి పత్రాలు ఇవ్వాలని పిలుపు-నిచ్చామన్నారు. కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనే జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు సాయి, హరి, సంపత్, శేఖర్, కొమరయ్య, లక్ష్మి, మీనా పోచమ్మ, దీక్షకుమారి, స్వరూప, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## భార్యను వేధించిన కేసులో భర్తకు మూడేళ్లు జైలు శిక్ష



అమరచింత వనపర్తి నవంబర్ 22 జనం రిపోర్టర్: భార్యను శారీరకంగా మానసికంగా వేయించిన కేసులో భర్తకు మూడేళ్లు సాధారణ జైలు శిక్ష ఆత్మకూర్ సివిల్ కోర్టు జడ్జి విధించినట్లు అమరచింత ఎస్సై సురేష్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. అమరచింతకు చెందిన బోయ రాధమ్మ కృష్ణమూర్తి దంపతులు 2017 సంవత్సరం లో తన భర్త తనను శారీరకంగా, మానసికంగా వేధించాడని అప్పటి ఎస్సై సత్యనారాయణ రెడ్డికి ఫిర్యాదు చేసింది. హెడ్ కానిస్టేబుల్ జమీరుద్దీన్ కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు. నిందితునిపై ఆత్మకూరు సివిల్ కోర్టులో ఛార్జ్ చేసి దాఖలు చేశారు. బాధితుల తరపున కేసును ప్రభుత్వ న్యాయవాది అరుణోదయ కుమార్ వాదించారు. కేసు పూర్వాపరాలు పరిశీలించిన సివిల్ కోర్టు జడ్జి నేరం ఋజువు కావడంతో నిందితునికి మూడు సంవత్సరాల సాధారణ జైలు శిక్ష రూ,2000 జరిమానా విధించారు. ఈ కేసును బాధితుల తరఫున వాదించి గెలిపించిన ప్రభుత్వ న్యాయవాది అరుణోదయ కుమార్ సిడిఓ బాలరాజు అమర చింత ఎస్సై సురేష్ ను జిల్లా ఎస్పీ గిరిధర్ రావు అభినందించారు.

## 149 అక్రమ ఇసుక తరలింపు వాహనాల పట్టివేత...

**25 లక్షల 99 వేల జరిమానా వసూలు...**

**అక్రమ ఇసుక రవాణా పై ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష...**



రామగుండం /నవంబర్ **22(జనం రిపోర్టర్):** పెద్దపెల్లి జిల్లాలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో నవంబర్ 21 నాటికి అక్రమంగా ఇసుక తరలిస్తున్న 149 వాహనాలను నిర్బంధించి, 25 లక్షల 99 వేల 790 రూపాయల జరిమాన వసూలు చేసినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం పెద్దపల్లి జిల్లాలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న 86 ట్రాక్టర్లు, 63 టిప్పర్లు, ను పట్టుకొని కేసులు బుక్ చేశామని, వీరి వద్ద నుంచి ఇప్పటి వరకు 25 లక్షల 99 వేల 790 రూపాయల జరిమాన వసూలు చేశామని అన్నారు. ఇక నుంచి జిల్లాలో అక్రమంగా ఇసుక తరలించే ట్రాక్టర్ నుంచి 25 వేల రూపాయలు, టిప్పర్ నుంచి లక్ష రూపాయల జరిమానా వసూలు చేయడం జరుగుతుందని, ఇదే కాకుండా అక్రమ ఇసుక రవాణా దారుల పై సెక్షన్ 379,21 ఎంఎండిఆర్ యాక్ట్ 1957 , పీడి యాక్ట్ ల క్రింద కేసు బుక్ చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. పెద్దపల్లి జిల్లా ప్రజలు ఇసుకను ఆన్ లైన్ ద్వారా సాండ్ ట్యాక్సీ నందు బుక్ చేసుకోవాలని, బుక్ చేసుకున్న 24 గంటలలో ఇసుక డెలివరీ చేయడం జరుగుతుందని, సాండ్ ట్యాక్సీ విధానాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



## నేడు కురుమూర్తి జాతరకు

### పాలమూరు ఎంపీ డీకే అరుణ రాక

అమరచింత (నర్వ)వనపర్తి నవంబర్ 22 జనం రిపోర్టర్: పాలమూరు ఎంపీ డీకే అరుణ నేడు కురుమూర్తి బ్రహ్మోత్సవాలలో పాల్గొనేందుకు సాయంత్రం నాలుగు గంటలకు రానున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అరుణమ్మ కురుమూర్తి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేస్తారని తెలిపారు. అరుణమ్మ పర్యటనను మండల ఆయా గ్రామాల కార్యకర్తలు నాయకులు విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## తెలంగాణ మైనార్టీ అభ్యర్థులు తమ దరఖాస్తులను నవంబర్29వ తేదీన వికారాబాద్ కలెక్టర్ ఆఫీస్ నందు రెండవ అంతస్తులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖఅధికారి కే హనుమంతరావు తెలిపారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 22 (జనం రిపోర్టర్): తెలంగాణ మైనారిటీ స్టడీ సర్కిల్, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో గ్రూప్-2 పరీక్షల్లో పాల్గొనే మైనారిటీ అభ్యర్థుల (ముస్లిం, క్రైస్తవ, సిక్కు, జైన్, పార్సి మరియు బౌద్ధులు) కొరకు రెండు ఉచిత ఆఫ్ లైన్ మాక్ టెస్ట్ లను తేదీ:02.12.2024,తేదీ 03.12.2024 మరియు తేదీ:09.12.2024,తేదీ 10.12.2024 ఉదయం,మధ్యానం నిర్వహించబోతున్నారు. కావున అర్హత మరియు ఆసక్తి గల మైనారిటీ అభ్యర్థులు తమ దరఖాస్తులను నవంబర్ 29 -తేదీ లోపు వికారాబాద్ లోని కలెక్టర్ ఆఫీసు నందు గల మైనారిటీ కార్యాలయం, రెండవ అంతస్తు, ఎస్-17 నందు సమర్పించాలని జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి కె.హనుమంత్ రావు తెలియచేసినారు. ఇతర వివరముల కొరకు మొబైల్ నెం: 9912740115 నందు సంప్రదించగలరు.

## చంద్రగిరి శ్రీనాథ్ జ్ఞాపకార్థం రామగుండం తబిత ఆశ్రమ పిల్లలకు ల్యాప్ టాప్ అందజేసిన మద్దెల సౌజన్య దినేష్....




రామగుండం **/నవంబర్ 22(జనం రిపోర్టర్):** రామగుండం తబిత ఆశ్రమంలో సేద తీరుతున్న పిల్లలకు వారి సౌకర్యార్థం కోసం గత నేల గుండెపోటుతో మరణించిన చంద్రగిరి శ్రీనాథ్ జ్ఞాపకార్థం శ్రీనాథ్ చెల్లి బావ మద్దెల సౌజన్య దినేష్ లు ల్యాప్ టాప్ అందజేయడం జరిగిందన్నారు. అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతూ.. చంద్రగిరి శ్రీనాథ్ ఎంతోమంది నిరుపేదలకు, అనాధలకు, ఆభాగ్యలకు, నిరాశ్రయులకు, అన్నర్థులకు తన వంతు సహాయ సహకారాలు అందించే వారని గత నెల రోజుల క్రింద ఇంట్లో హార్ట్ స్ట్రోక్ రావడంతో శ్రీనాథ్ మృతి చెందడం బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీనాథ్ కు తబిత ఆశ్రమ పిల్లలంటే ఎంతో ఇష్టమని కి: శే: చంద్రగిరి శ్రీనాథ్ జ్ఞాపకార్థం సందర్భంగా సుమారు 55 వేల విలువ గల ల్యాప్ టాప్ ఆశ్రమ పిల్లల సౌకర్యార్థం కొరకు అందజేయడం జరిగిందన్నారు. అనంతరం శ్రీనాథ్ చిత్రపటానికి పూలమాలవేసి ఒక నిమిషం మౌనం పాటించి, పిల్లలందరికీ భోజనాలు ఏర్పాటు చేసి, పండ్లు, కూల్డ్రింక్స్, స్వీట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో తబిత ఆశ్రమం నిర్వాహకులు భూక్య వీరేంద్రనాయక్, విమల పాల్గొన్నారు.

## ఆపార్ నమోదుకు నాలుగు కేంద్రాలు ఏర్పాటు

### ఎంపీడీవో త్రిశూల పాణి,



మొగల్తూరు/నవంబర్ **22(జనం రిపోర్టర్):** ఆధార్ కార్డు తరహాలో అపార్ కార్డుల్లో విద్యార్థులు వివరాలు నమోదు చేసుకునేందుకు మండలం లో నాలుగు కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు ఎంపీడీవో సిహెచ్ త్రిశూలపాణి శుక్రవారం తెలిపరు. కెపి పాలెం, పేరుపాలెం, పివితోట, ముత్యాలపల్లి ఉన్నతపాఠశాలల్లో అపార్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. అంగన్వాడీ చిన్నారులు కూడా తమ వివరాలు నమోదు చేసుకునేలా ఏర్పాట్లు చేశామన్నారు. ఆధార్ కార్డు తరహా లో అపార్ కార్డు ల్లో విద్యార్థులు వివరాలు నమోదు చేసుకునేందుకు మండలం లో నాలుగు కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు ఎంపీడీవో సిహెచ్ త్రిశూలపాణి శుక్రవారం తెలిపరు. కెపి పాలెం, పేరుపాలెం, పివితోట, ముత్యాలపల్లి ఉన్నతపాఠశాలల్లో అపార్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. అంగన్వాడీ చిన్నారులు కూడా తమ వివరాలు నమోదు చేసుకునేలా ఏర్పాట్లు చేశామన్నారు. ఆధార్ కార్డుల్లో పేర్లు, అడ్రస్ మార్పు ఉన్నా మార్పు, చేర్పులు చేసుకునేలా సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. ప్రస్తుతం నాలుగు కేంద్రాలలో నమోదు పూర్తయిన తరువాత మరో నాలుగు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని విద్యార్థులు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని, ప్రతీ విద్యార్థి తమ వివరాలు నమోదు చేసు కునేందుకు అవకాశం ఉంటుందన్నారు.

## వరి కోతల విధానాన్నిధాన్యం కల్లాలను పరిశీలన




(కాకుమాను నవంబర్ 22 జనం రిపోర్టర్): మండల పరిధిలోని అప్పాపురం , చినకాకుమాను గ్రామాలలో వరి కోతల విధానాన్ని మరియు ధాన్యం కల్లాలను మండల వ్యవసాయ అధికారి కె. కిరణ్మయి మరియు మండల తహసిల్దార్ బి. వెంకట స్వామి శుక్రవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొనుగోలు కేంద్రంలోని సిబ్బంది అయినా టెక్నికల్ అసిస్టెంట్ మరియు డేటా ఎంట్రీ ఆపరేటర్ లతో మాట్లాడుతూ ధాన్యం అమ్ముకోదలిచిన రైతులకు అందుబాటులో ఉంటూ సకాలంలో సేవలు అందించాలని తెలియజేశారు . కాకుమాను మండలంలోని వరి పండించే అన్ని గ్రామాలలోని రైతు సేవా కేంద్రాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఉన్నారనీ ధాన్యాన్ని ప్రభుత్వానికి అమ్ముకోదల్చిన రైతులు ధాన్యాన్ని బాగా ఆరబెట్టి 17 % లోపు తేమ ఉండేటట్లు చూసుకోవాలని తెలియచేశారు. సాధారణ రకము(కామన్) క్వింటా 2300/- రూ , 75 కేజీలకు గాను 1725 రూపాయలు మరియు గ్రేడ్ 'ఏ 'రకము క్వింటా 2320/- , 75 కేజీలకు 1740 రూపాయలు మద్దతు ధరను ప్రభుత్వం ప్రకటించింది అని రైతులకు తెలియజేశారు. ఒకవేళ రైతు గోనెసంచులు కానీ హమాలీలు కానీ మరియు రవాణా కానీ ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వం లెక్కల ప్రకారం ఆ పైకం నేరుగా రైతుల ఖాతాలోకి దాన్యం సొమ్ముతో సహా చెల్లించబడుతుంది అని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు



మొగల్తూరు,/నవంబర్ **22(జనం రిపోర్టర్):** మండలంలో రెండు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు తహసీల్దార్ కె.రాజ్ కిషోర్ శుక్రవారం విలేకరులకు తెలిపారు. రామన్నపాలెం పంచాయతీ 2వ రైతు సేవా కేంద్రం, మొగల్తూరులోని మూడవ సచివాలయ పరిధిలోని రైతు సేవా కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు జరిగిం దన్నారు. రైతులకు అవసరమయ్యే గోనె సంచులను ప్రభుత్వమే ఉచితంగా సరఫరా చేస్తుందని, కల్లాల నుండి ధాన్యం కొనులో కేంద్రాలకు చేరవేసేందుకు అయ్యే రవాణా ఖర్చులను కూడా ప్రభుత్వమే రైతుల ఖాతాలో జమచేస్తుందన్నారు.

### డిసెంబర్ ఏడో తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి

## చంద్రబాబు నాయుడు పర్యటన



బాపట్ల/నవంబర్ **22(జనం రిపోర్టర్):** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన ఖరారయ్యిందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. డిసెంబర్ ఏడో తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి తొలిసారిగా బాపట్ల జిల్లాకు రానున్నట్లు సమాచారం అందిందన్నారు. బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాలలో జరిగే "మెగా పేరెంట్ టీచర్ మీటింగ్" లో రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొంటారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఖరారు కావడంతో బాపట్ల పట్టణంలోని మునిసిపల్ ఉన్నత పాఠశాల ప్రాంగణాన్ని జిల్లా కలెక్టర్ వెంకట మురళి, జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ కలిసి శుక్రవారం పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో హెలిప్యాడ్ స్థలాన్ని, పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించారు. హెలిప్యాడ్ కొరకు పోలీస్ కవాతు మైదానం, ఆచార్య ఎన్ జి రంగ వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని క్రీడా మైదానాలను పరిశీలించారు. తదుపరి పాఠశాలకు చేరుకుని విద్యార్థుల తల్లిదండ్రులతో రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్వహించే సమావేశ ప్రాంతాలను పరిశీలించారు. ఏ రంగంలోనైనా ఉన్నతంగా ఎదిగిన పూర్వ విద్యార్థులను తప్పనిసరిగా పిలిపించి విద్యార్థులతో మాట్లాడించాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులను ఘనంగా ఆహ్వానించాలని కలెక్టర్ చెప్పారు. పండుగ వాతావరణంలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించాలన్నారు. ముందస్తుగా విద్యార్థుల ప్రోగ్రెస్ పై చర్చ జరపాలన్నారు. తదుపరి విద్యార్థుల పన్నులతో రంగవల్లి కార్యక్రమం, టగ్ ఆఫ్ వార్ నిర్వహించాలని సూచించారు. మధ్యాహ్నం "శుభ దిన భోజనము" నిర్వహణ మెనూ పాటించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన జయప్రదం చేయడానికి అందరూ సమన్వయంతో సహకరించాలన్నారు. ఆయన వెంట జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం, ఆర్డిఓ పి గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కాకుమానులో సర్వసభ్య సమావేశం




(కాకుమాను నవంబర్ 22 జనం రిపోర్టర్): స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం జరిగిందాని ఎంపీడీవో యుగకీర్తి తెలిపారు. ఈ సమావేశానికి ఎంపీపీ రామినేని. శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా జడ్పిటిసి సభ్యురాలు ముజావర్ గుల్జార్ బేగం మాట్లాడుతూ మండలంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులకు అధికారులు సహకరించాలని సూచించారు. త్రాగునీరు, పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులు,మండల స్థాయి అధికారులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా గౌరీ సాంబ శివరావు ఉత్సవం

### నేయిలు పేట గౌరీ సాంబశివులను దర్శించుకున్న జనసేన పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గ ఇంచార్జ్ వరుపుల తమ్మయ్య బాబు



ఏలేశ్వరం, నవంబర్ 22, జనం రిపోర్టర్ : ఏలేశ్వరం నగర పంచాయతీ నేయిలు పేటలో అనధికాలంగా నిర్వహిస్తున్న గౌరీ సాంబశివరావు ఉత్సవంలో భాగంగా ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వరుపుల తమ్మయ్య బాబు గౌరీ సాంబశివుల ఆలయంలో కొబ్బరికాయ కొట్టి కమిటీ సభ్యులతో ముచ్చటించారు. తమ్మయ్య బాబును వారి అనుచరులను సాదరంగా ఆహ్వానించిన కమిటీ సభ్యులు, మత్స్యకార సంఘ అధ్యక్ష కార్యదర్శులు పొట్నూరు వీర గణపతి, పొట్నూరు దుర్గారావు, పెద్దలు పొట్నూరు సత్యనారాయణ, ఆలయ కమిటీ సభ్యులు బోధ చిరంజీవి, జోగా వెంకటరమణ, తురోతు సత్యనారాయణలు ఆహ్వానం పలకగా తమ్మయ్య బాబు వెంట జనసేన పార్టీ టౌన్ నాయకులు వైస్ చైర్మన్ మసిరపు బుజ్జి నాగేశ్వరరావు, పొట్టా సత్యనారాయణ స్వామి, జనసేన యువ నాయకుడు వరుపుల సాయికిరణ్, వరుపుల అప్పన్నపల్లి,బంక కోదండ రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను అల్లుకున్న తీగలు



కాకినాడ జిల్లా, జగ్గంపేట, **/నవంబర్ 22(జనం రిపోర్టర్):** జగ్గంపేట మండలంలోని గుర్రప్పాలెం గ్రామంలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను తీగలు అల్లుకున్నాయి. దీంతో అటుగా ప్రయాణించాలంటే ప్రయాణికులు గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. వారానికి ఒకసారి ట్రీ కటింగ్ లో భాగంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగించి తూతూ మంత్రంగానే పనిచేస్తున్నారు గాని పూర్తిగా చేయడంలో విద్యుత్ అధికారులు విఫలమయ్యారని గ్రామస్తులు వాపోతున్నారు. చేతికి అందే ఎత్తులో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఉండడంతో ఆ తీగలను తినేందుకు పశువులు దగ్గరగా వెళ్లడంతో విద్యుత్ షాక్ గురవుతయని రైతులు భయాందోళన కి గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ట్రాన్స్ఫార్మర్ ను అల్లుకున్న తీగలను తొలగించాలని పలువురు కోరుతున్నారు.

## నవంబర్ 26 నుండి డిసెంబర్ 6 వరకు జరిగే, భారత రాజ్యాంగ ఆమోద సభలకు వివిధ నాయకులను అధికారులను ఆహ్వానించిన బొంకూరి మధు....



**రామగుండం /నవంబర్ 22(జనం రిపోర్టర్):** ఎన్టిపిసి జ్యోతిభవన్లో శుక్రవారం, (న్యూఢిల్లీ) నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు, వడ్డేపల్లి రామచందర్ ని మర్యాదపూర్వకంగా, కలవడం జరిగింది. నవంబర్ 26 నుండి



డిసెంబర్ 6 వరకు జరిగే, భారత రాజ్యాంగ ఆమోద సభలకు ఆహ్వానించడం జరిగింది. అదేవిధంగా మంచిర్యాల ఏసిపి ఆర్ ప్రకాష్ ని, రామగుండం సిపి (పోలీస్ కమిషనరేట్) ఆఫీసులో,,, మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది వీరిని కలిసిన వారిలో సీనియర్ జర్నలిస్టు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు(గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ), ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి, కొంకటి లక్ష్మణ్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపల్లి సతీష్ , తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్, శనిగరపు రామస్వామి , ,గాలి పల్లి రాజేష్ , కొంకటి సిద్ధార్థ ఉన్నారు.

## సూరంపాలెంలో జోరుగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వాల నమోదు కార్యక్రమం

### హాజరైన గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు





కాకినాడ జిల్లా, గండేపల్లి, జనం రిపోర్టర్,నవంబర్ 22: గండేపల్లి మండలం సూరంపాలెం గ్రామంలో మండల తెలుగు యువత అధ్యక్షులు కుంచే రామకృష్ణ, టిడిపి జిల్లా నాయకులు పోసిన బాబురావు ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గండేపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతుల మోహన రావు హాజరై టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులతో సభ్యత్వ నమోదు చేయించారు. ఈ సందర్భంగా పోతుల మోహన రావు మాట్లాడుతూ జాతీయ టిడిపి అధ్యక్షులు ముఖ్యమంత్రి చంద్రబాబు, జగ్గంపేట శాసనసభ్యులు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ పిలుపుమేరకు గ్రామాల్లో సభ్యత్వాల నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకుంటే ప్రమాద బీమా గా ఐదు లక్షల రూపాయలు అందిస్తామని ప్రభుత్వం ద్వారా చంద్రన్న భీమా 10 లక్షల రూపాయలు అందిస్తామని ప్రమాదంలో మృతి చెందిన కార్యకర్తకు 15 లక్ష రూపాయలు ఆ కుటుంబానికి అందిస్తామని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకుని తమ కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## భారీ వన సమారాధన సామాజిక బంధాలు పెంపొందేందుకే వన భోజనాలు.



ఏలేశ్వరం, నవంబర్ 22, జనం రిపోర్టర్: సమాజంలో పెరిగిపోతున్న మనుషులు మధ్య అంతరాలను తగ్గించేందుకు వనభోజనాలు దోహదం చేస్తాయని ప్రకృతి పరిరక్షణ సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఎస్



విజయబాబు అన్నారు. ఈ మేరకు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన వనభోజనాలలో సభ్యులందరూ కుటుంబాలతో సహా హాజరై పలు క్రీడ పోటీల్లో పాల్గొన్నారు. ఉదయం నుండి ఆటపాటలతో ఆనంద ఉత్సాహాలతో గడిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ అనసూరి నాగేశ్వరరావు. ప్రకృతి పరిరక్షణ సంఘం నాయకులు గోళ్ళ నాగేశ్వరరావు, జ్యోతుల నాగ సత్య శ్రీనివాస్, కరోతు సత్యనారాయణ, వేల్పుల సూరిబాబు, రౌతు సహదేవుడు, చందువోలు రాజా, నారాయణరావు, సిరిపురపు రాజేష్, పెచ్చేటి కృష్ణ, తాళ్లూరి గొల్లాజిరావు, కోట శ్రీనివాస చక్రవర్తి ఉన్నారు.

## మాలల సింహ గర్జన.... డిసెంబర్ ఒకటో తేదీన హైదరాబాదులో జరిగే మాల సింహ గర్జన సభను విజయవంతం చేద్దాం....




**రామగుండం/నవంబర్ 22(జనం రిపోర్టర్):** ఒట్టేసి ఒక మాట ఓట్టేయకుండా ఒక మాట కాదు. ప్రతి ఇంటి నుంచి మాల బిడ్డ కదలి రావాలి, ఇప్పటిదాకా ఒక లెక్క ఇప్పటినుంచి ఒక లెక్క... త్యాగాల బిడ్డలం మా మాల జాతి చరిత్ర. నమ్మినోళ్ల కోసం ఎంత దాకైనా పోరాడే తత్వం మాల సైనిక తత్వం అన్నారు.ఇవ్వడమే తప్ప తీసుకోవడం తెలియని మాల జాతి ఔన్నత్యం కోసం వేలాదిగా, లక్షలాదిగా తరలి రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పుడు పోరాడకపోతే ఇంకెప్పుడూ పోరాడలేము,మనల్ని మనువాదులుగా చిత్రీకరిస్తున్న మందకృష్ణకు బుద్ధి చెబుదాం... అని మాల సంగం నాయకులు కార్పొరేటర్ దొంత శ్రీనివాస్ మాజీ మాజీ కార్పొరేటర్ కత్తెరమల్ల రమేష్. మాజీ ఎంపీటీసీ దళిత రత్న డాక్టర్ దేవీ లక్ష్మీనరసయ్య, మాజీ కౌన్సిలర్ ఆరే దేవకర్ణ, నాయకురాల్లు గంట బబిత, సంబోధి సుశీల తదితరులు పాల్గొని మాట్లాడారు.

# పోలవరం నిర్వాసితులకు పూర్తి స్థాయిలో న్యాయం చేసేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడింది ఎంపీ పుట్ట మహేష్ కుమార్



**ఏలూరు/నవంబర్ 22(జనం రిపోర్టర్):** ఏలూరు, జిల్లా ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టు ఎప్పుడు ప్రారంభించి ఎప్పటిలోగా పూర్తి చేసేది సీఎం చంద్రబాబు నాయుడు స్వయంగా ప్రకటిస్తారని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఏలూరు శాంతినగర్ లోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జరిగిన తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఎంపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడారు. వచ్చే వారంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పోలవరం ప్రాజెక్టు సందర్శనకు రానున్నారని ఎంపీ తెలిపారు. అధికారులు, తాను ఎప్పుడు పర్యటనకు వెళ్లినా పోలవరం నిర్వాసితుల నుంచి అర్జీలు వెల్లువెత్తుతున్నాయని ఎంపీ స్పష్టం చేశారు. పోలవరం నిర్వాసితులకు పూర్తిస్థాయిలో న్యాయం చేసేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎంపీ పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అనంతరం జిల్లా కలెక్టర్ సమావేశం ఏర్పాటు చేసి పోలవరం నిర్వాసితులకు ఎలాంటి ప్రయోజనాలు చేకూర్చాలనే విషయంపై ప్రణాళిక సిద్ధం చేస్తారని ఎంపీ తెలిపారు. పోలవరం నిర్వాసితులకు సంబంధించి ప్రభుత్వం కల్పించాల్సిన ప్రయోజనాలపై వచ్చేవారంలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి నివేదిక సమర్పిస్తున్నట్లు ఎంపీ హామీ ఇచ్చారు. అలాగే ఆయుధ కర్మాగారం జీలుగుమిల్లి మండలంలోనే ఏర్పాటు చేస్తున్నామని, దీనికి అన్ని రాజకీయ పార్టీలతో పాటు ప్రజలు తమకు పూర్తిగా సహకారం అందించాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు. ఆయుధ



కర్మాగారం ప్రాజెక్టు ఏర్పాటు విషయంలో కొందరు చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని ఎంపీ సూచించారు. జిల్లా కేంద్రమైన ఏలూరులో ట్రేడింగ్ కు సంబంధించిన పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు ఔత్సాహికులు ముందుకు వచ్చారని, జనవరి లేదా ఫిబ్రవరి నెలలో పరిశ్రమ పనులు ప్రారంభించడానికి శంకుస్థాపన చేస్తామని ఎంపీ శుభవార్త చెప్పారు. ఏలూరు జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు ఏర్పాటు చేయటానికి సహకరించాలని ఇటీవల తాను కేంద్ర మంత్రులను కలిసి చేసిన విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించారని, భవిష్యత్తులో ఆ పరిశ్రమలు కూడా ఇక్కడ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎంపీ స్పష్టం చేశారు. ఏలూరు జిల్లాలో పారిశ్రామికవాడగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా తాను పనిచేస్తున్నట్లు ఎంపీ పేర్కొన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా యువనేత నారా లోకేష్ శక్తివంచ లేకుండా కృషి చేస్తున్నారని, దీనిలో భాగంగా 65 వేల కోట్లతో రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పేందుకు రిలయన్స్ సంస్థ ముందుకు వచ్చిందని ఎంపీ తెలిపారు. ఈ పరిశ్రమ ద్వారా రానున్న రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా రెండున్నర లక్షల మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఎంపీ పేర్కొన్నారు. లక్ష కోట్లతో గ్రీన్ ఎనర్జీ ప్లాంట్లు నెలకొల్పేందుకు రాష్ట్రానికి పెట్టుబడులు రానున్నాయని ఎంపీ తెలిపారు. పంచాయతీరాజ్ రహదారుల అభివృద్ధికి ఒక్కో పార్లమెంటుకు 100 కోట్లు కేటాయించేందుకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సానుకూలత వ్యక్తం చేశారని ఎంపీ స్పష్టం చేశారు. పీపీపీ విధంగా రహదారులను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందని, తద్వారా భవిష్యత్తులో అధ్వానంగా ఉన్న



రహదారులు నూతన శోభను సంతరించుకుంటాయని ఎంపీ వెల్లడించారు. ఈనెల 25 నుంచి జరిగే పార్లమెంట్ సమావేశాల్లో ఏలూరు నియోజకవర్గం పరిధిలోని రైతులు, యువత, మహిళలు ఇలా అన్ని రంగాలు చెందిన ప్రజల సంక్షేమంతో పాటు అభివృద్ధికి అవసరమైన నిధులు రాబట్టేందుకు పార్లమెంట్లో ప్రస్తావించేందుకు వీలుగా నివేదిక సిద్ధం చేసుకున్నట్లు ఎంపీ తెలిపారు. జాతీయ రహదారులు, రైల్వేకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి కృషి చేసినట్లు ఎంపీ పేర్కొన్నారు. జల్ శక్తి మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందించడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎంపీ తెలిపారు. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గంలో నిలిచిన పంచాయతీ భవనాలను త్వరగా పూర్తి చేయడానికి తనవంతు కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## శాశ్వత సభ్యత్వం కార్యక్రమంలో పాల్గొన్న కుకునూరు మండల అధ్యక్షులు మునిసెట్టినాగు



**కుక్కునూరు/నవంబర్ 22(జనం రిపోర్టర్):** ఏలూరు ఎంపీ శ్రీ పుట్టా మహేష్ కార్యాలయంలో కుకునుర్ మండల %ఱణూ% అధ్యక్షులు ములిసెట్టి నాగేశ్వరరావు (నాగు) శాశ్వత సభ్యత్వం లక్ష రూపాయలు(100000) కట్టి కుకునురు మండల టిడిపి కార్యకర్తలకు నాయకులకు మరింత జోష్ పెంచారు ,



ఈ కార్యక్రమంలో నాగు తో పాటు చుంచు సత్యనారాయణ గారు ఉప సర్పంచ్ పిచ్చుకల రాజు ,అల్లాడిసురేష్ ,పాల్గొన్నారు అదేవిధంగా కుక్కునూరు మండలంలో సభ్యత్వాలు అతి వేగంగా జరుగుతున్నాయి అని - కి తెలియజేయడం జరిగింది ,సభ్యత్వం చేస్తున్న ప్రతి కార్యకర్తకి నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు అదేవిధంగా సభ్యత్వం చేయించుకున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు

## జట్టు గురునాథం ను మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కురసం నిరీక్షణ రావు



**టీ నర్సాపురం/నవంబర్ 22(జనం రిపోర్టర్):** ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన జెట్టిగురునాథం నీ కలసి శుభాకంక్షలు తెలియపరుస్తున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర %ర% సెల్ ప్రధానకార్యదర్శి , కురసం. నిరీక్షణరావు యూత్ నాయకులు పూసం. సూర్యచంద్రరావు కూరం. ప్రసాద్ కోర్స. రామకృష్ణ మానుకొండ. నాని తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శాశ్వత సభ్యత్వ కార్యక్రమం ఎంపీ పుట్టా మహేష్ కుమార్



**ఏలూరు/నవంబర్ 22(జనం రిపోర్టర్):** ఏలూరు శాంతినగర్ లోని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం చేపట్టిన తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత నమోదు కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పిలుపుతో ఏలూరు పార్లమెంట్ పరిధిలోని నాయకులు శాశ్వత సభ్యత్వం తీసుకునేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. తొలి రోజు ఒక్కొక్కరు లక్ష రూపాయల చొప్పున 20 మంది నాయకులు చెల్లించి ఎంపీ సమక్షంలో శాశ్వత సభ్యత్వం తీసుకున్నారు. పార్టీ శాశ్వత సభ్యత్వం తీసుకునేందుకు మరికొందరు నాయకులు సిద్ధంగా ఉన్నారని ఎంపీ తెలిపారు. తన పిలుపుకు స్పందించి తెలుగుదేశంపార్టీ శాశ్వత సభ్యత్వం తీసుకునేందుకు ముందుకు వచ్చిన నాయకులను ఎంపీ అభినందించారు. శాశ్వత సభ్యత్వ నమోదుకు సహకరించిన నాయకులకు ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు. సాధారణ, శాశ్వత సభ్యత్వ నమోదు కార్యక్రమం ద్వారా అత్యధిక సభ్యత్వాలు చేసి ఏలూరు పార్లమెంటును ఆదర్శంగా నిలపాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాజకీయ నాయకుల ముస్కులో పోలీస్ అధికార్ల అండ చూసుకొని కాంగ్రెస్ బి ఆర్ ఎస్ నాయకులు భూకబ్జాలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు.. డా జాడి రామరాజు నేత



**ఏటూరునాగారం /నవంబర్ 22(జనం రిపోర్టర్):** నవంబర్ 23 శనివారం రోజున ఏటూరునాగారం మండల కేంద్రం లో బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత మాట్లాడుతూ ఏటూరునాగారం మండల కేంద్రం లో రాజకీయ నాయకుల ముసుగులో పోలీస్ అధికార్ల అండ చూసుకొని కాంగ్రెస్ తెరాస నాయకులు దళిత బహుజన వర్గాల మైనార్టీ వర్గాల రైతులకు అవసరనిమిత్తం కోసం అమ్ముకొని అవసరంతీరాక 1/70 యాక్ట్ లో ఉన్నా భూమినీ దళిత బహుజన మైనార్టీ వర్గాలరైతులకు కొనే అర్వాత లేదాని చెప్పే నాయకులకు దళిత బహుజన మైనార్టీ వర్గాల రైతుల దగ్గర అవసర నిమిత్తం కు డబ్బులు తీసుకునే హక్కులు ఎవ్వరు కల్పించారో కాంగ్రెస్ తెరాస నాయకులు చెప్పుతారా అన్నారా అదేవిదంగా రాజకీయపార్టీల ముసుగులో పోలీస్ అధికార్ల అండ తో సిండికేట్ గా ఒక్కటై తిరిగి తీసుకుంతమంటే ఊరుకునే ప్రసక్తే లేదాని అన్నారు. ఏటూరునాగారం గ్రామపంచాయతీ పరిధిలో ఆకులవారిఘానాపురం సర్వే నెంబర్ 247/7 సర్వే గల భూమి ఎఫ్ ఐ ఆర్ లో బినామి అని ఉన్నప్పటికీ కాంగ్రెస్ తెరాస నాయకులు ఆక్రమించుకోవడం కోసం బినామి గా ఉన్నా జగ్గురాం నాయక్ తో ఒప్పందం కుదరుచుకొని నిరుపేదలైన భాదితులకు చెందకుండా చెయ్యడం కోసం ప్రయత్నం చేస్తున్నా కాంగ్రెస్ తెరాస భూకబ్జా దారులకు తగిన బుద్ధి చెప్పక తప్పదని అన్నారు గతం లో కూడా ఒక్క రాజకీయ నాయకుని అండ చూసుకొని భాతకు దెరువుకోసం ఏటూరునాగారం వచ్చి స్థిరపడి భాదితులకు చెందావలచిన భూమినీ కాంగ్రెస్ తెరాస పోలీస్ అధికార్ల అండ చూసుకొని 2 కోట్లు విలువ చేసే భూమిని ఆక్రమించుకొని భాదితులకు అన్యాయం చేశారాణి అన్నారు 1/70పేరుతో ఆక్రమించు కున్నా %ఝ%భవిష్యత్ లో పునరావృతం కాకుండా ప్రజల పక్షాన పోరాడతానాని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత అన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి




**డిసెంబర్ 31 వ తేదీ లోపు చేయాల్సిన అభివృద్ధి పనులన్నీ కచ్చితంగా పూర్తి కావాలి**

**గడువు లోపు మ్యూటేషన్స్ పరిష్కరించాలి**

**అనధికార లే అవుట్ లు వేయకుండా తగిన చర్యలు చేపట్టాలి**

**పత్తికొండ డివిజన్ లో బత్తాయి పండ్ల తోటల విస్తీర్ణం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలి**

**పదవ తరగతి విద్యార్థులకు డిసెంబర్ 1 నుంచి వర్చువల్ పద్ధతిలో పాఠాల బోధన ప్రారంభం కావాలి**

**సాగునీటి సంఘాల ఎన్నికల కు సంబంధించిన ఓటర్ జాబితాలో తప్పులు ఉంటే కఠిన చర్యలు తప్పవు**

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

కర్నూలు: అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, డిసెంబర్ 31 వ తేదీ లోపు చేయాల్సిన అభివృద్ధి పనులన్నీ కచ్చితంగా పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం పత్తికొండ పట్టణం లోని గోపాల్ ప్లాజా లో పత్తికొండ డివిజన్ రెవెన్యూ ఆఫీసర్స్, ఇతర శాఖలకు సంబంధించిన డివిజనల్ స్థాయి సమీక్ష సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు..రెవెన్యూ, పి జి ఆర్ ఆర్ఎస్ వ్యవసాయ అనుబంధ శాఖలు, ఇంజనీరింగ్, వైద్య, ఆరోగ్యం, విద్య తదితర శాఖలకు సంబంధించిన అన్ని అంశాలపై కలెక్టర్ జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో లోతుగా సమీక్షించారు. రెవెన్యూ శాఖ సమీక్ష సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కోర్టు కేసులకు సంబంధించి అధికారులు నిర్లక్ష్యం తో వ్యవ, సకాలంలో స్పందించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు..కేసులకు సంబంధించి ఏ కేసు ఏ స్టేటస్ లో ఉందనే పూర్తి సమాచారంతో రిజిస్టర్లు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.. కేసు లకు సంబంధించిన ఇన్స్ట్రక్షన్ లను జిపి లకు పంపాలని కలెక్టర్ తహసీల్దార్లను ఆదేశించారు.. కోర్టు కేసులు లోకాయుక్త ఎస్సి, ఎస్టీ కమిషన్లకు సంబంధించి పెండింగ్ ఉండకూడదని, వారం లోపు నివేదికలు రావాలని కలెక్టర్ ఆదేశించారు.. పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ పోర్టల్ ను ప్రతి ఒక్కరూ రోజుకి 3 నుండి 4 సార్లు లాగిన్ అయి చెక్ చేసుకుంటూ ఉండాలన్నారు ...వచ్చిన దరఖాస్తులను గడువు లోపు పరిష్కరించాలన్నారు. ఎండార్స్మెంట్ ఎలా అంటే అలా ఇవ్వకూడదని, ఈ అంశాన్ని కలెక్టరేట్ తో పాటు, సి ఎం ఓ లో కూడా టీములు పరిశీలిస్తున్నాయని, ఎండార్స్మెంట్ సరైన రీతిలో లేకపోతే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన భూ సేకరణ ప్రక్రియను నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు..

రీ సర్వే కి సంబంధించి గ్రామ సభల ద్వారా పత్తికొండ డివిజన్ లో 5 వేల 389 వరకు పిటిషన్ లు వచ్చాయన్నారు.. వచ్చిన దరఖాస్తులలో దేవనకొండ, తుగ్గలి, ఆలూరు, ఆస్పరి మండలాల్లో ఎక్కువగా ఉన్నాయని వీటిని ఎస్ఓపి ప్రకారం డిసెంబర్ 31 లోపు పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..తహసీల్దార్లు గ్రామాల వారీగా షెడ్యూల్ రూపొందించుకొని ఒక రోజు ముందు నోటీసు లు ఇచ్చి, గ్రామాలకు వెళ్లి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.. మ్యుటేషన్ల కరెక్షన్ల పై వచ్చిన సర్క్యులర్ ఆదేశాల ప్రకారం పరిష్కరించాలని, పరిష్కారం గడువు దాటకూడదని కలెక్టర్ ఆదేశించారు.

సివిల్ సప్లైస్ కి సంబంధించి పత్తికొండ డివిజన్ లో 85 శాతం మాత్రమే రేషన్ సరుకుల పంపిణీ ఉందని, ఎందుకు తక్కువగా ఉందో కారణాలను వెరిఫై చేయాలని కలెక్టర్ జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారిని ఆదేశించారు.. ఎఫ్ పి షాప్ ల రేషనలైజేషన్ ను త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు....



వ్యవసాయానికి సంబంధించి ఖరీఫ్ సీజన్ లో ఈ కెవైసీ 96 శాతం మాత్రమే చేశారని, మిగిలిన రైతులు ఈ కెవైసీ ఎందుకు చేసుకోవడం లేదు వెరిఫై చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు. ఈ కెవైసీ పిఎం కిసాన్ రాదనే విషయాన్ని వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. పత్తికొండ డివిజన్ లో సి సి ఆర్ సి కార్డులు ఇవ్వడంలో ఆస్పరి, చిప్పగిరి మండలాలు మాత్రం కేవలం 84 శాతం మాత్రమే పురోగతి సాధించాయని, లక్ష్యాన్ని సాధించాలని కలెక్టర్ ఆదేశించారు.. సీసీఆర్సీ కార్డులు ఇప్పించడమే కాకుండా బ్యాంక్ లతో మాట్లాడి లోన్ లు ఇప్పించే విధంగా కూడా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మండల వ్యవసాయ అధికారులను, తహసీల్దార్ లను ఆదేశించారు.. రైతులు నకిలీ విత్తనాలు, ఎరువులు వినియోగించి ఆత్మహత్యలు చేసుకోకుండా ఎరువుల షాప్ ను తనిఖీ చేసి విత్తనాలు, ఎరువులను సేకరించి నకిలీ విత్తనాలు సీజ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు. బీమా గురించి క్షేత్ర స్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలని

కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు..

పత్తికొండ డివిజన్ లో పండ్ల తోటలను పెంచాలంటే రైతులకు ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయ సహకారాలు అందించాలి అని కలెక్టర్ మండల వ్యవసాయ శాఖ అధికారులను ఆరా తీశారు ..తెలుసుకున్నారు.. రాయలసీమ లో అనంతపురం జిల్లాలో బత్తాయి ని పండించి నాగపూర్, ఢిల్లీ లకు ఎక్స్ పోర్ట్ చేస్తూ ఎక్కువ దిగుబడులు వస్తున్నాయని, అదే తరహాలో పత్తికొండ డివిజన్ లో కూడా వచ్చే సంవత్సరం నాటికి బత్తాయి పండ్ల తోటల విస్తీర్ణం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు..డ్రిప్, పండ్ల తోటల ద్వారా మంచి దిగుబడి సాధించిన విజయగాథలను రైతులకు వీడియో ల ద్వారా ప్రదర్శించి ప్రోత్సహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు .. పంపడమే కాకుండా పొలం బడులలోని రైతులకు కూడా చూపించి అవగాహన కల్పించాలన్నారు . పశుసంవర్ధ శాఖ కి సంబంధించి నిర్దేశించిన లక్ష్యాల మేరకు దేవనకొండ, పత్తికొండ, ఆస్పరి, ఆలూరు, చిప్పగిరి మండలాల్లో మినీ గోకులం పనులు గ్రౌండింగ్ కాలేదని, త్వరితగతిన గ్రౌండింగ్ చేసి పనులను జనవరి 15 వ తేది నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశించారు.. ఉపాధి హామీ, మెటీరియల్ కంపోనెంట్ కి సంబంధించి శాంక్షన్ చేసిన పనులను వెరిఫై చేసేందుకు ఎంపిడిఓ లు వారం రోజులలో 4 రోజులు ఫీల్డ్ లో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.. గడ్డి పెంపకం పై కూడా సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశించారు.. ఆర్ అండ్ బి కి సంబంధించి పత్తికొండ టౌన్ పరిధిలో ఉన్నటువంటి గుత్తి - పత్తికొండ - ఆదోని రోడ్డు విస్తరణ పనులకు సంబంధించి నిధుల మంజూరుకు సంబంధిత అధికారులకు డివో లెటర్ పంపాలని కలెక్టర్ ఆర్ అండ్ బి ఎస్ఈ ని ఆదేశించారు... చెత్త సంపద తయారీ కేంద్రాలు పత్తికొండ డివిజన్ లో 155 కి గాను 139 పూర్తి చేశారని, పెండింగ్ లో ఉన్న వాటిని త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశించారు. తుగ్గలి మండలంలో 5 పెండింగ్ లో ఉన్నాయని, ఎప్పుడు పూర్తి చేస్తారని కలెక్టర్ ఎంపిడిఓ ను ఆరా తీశారు..ఈ అంశంపై పొంతన లేని సమాధానాలు ఇవ్వడంతో కలెక్టర్ ఎంపిడిఓ కు షో కాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా పరిషత్ సీఈఓ ను ఆదేశించారు.. ఉపాధి హామీ పనుల కల్పన లో నిర్లక్ష్యం ఉండకూడదని, ఇప్పటి నుండి మార్చి వరకు విరివిగా పనులు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు..పనులు కల్పించడంలో కృష్ణగిరి, తుగ్గలి, మద్దికెర మండలాలు వెనుకబడి ఉన్నాయని, పురోగతి సాధించాలని కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశించారు.. సోక్ పిట్స్ కి సంబంధించి నిర్దేశించిన లక్ష్యాల మేరకు పురోగతి సాధించాలని ఆలూరు, చిప్పగిరీ, కృష్ణగిరి, దేవనకొండ మండలాల ఎంపిడిఓ లను ఆదేశించారు. పంచాయతీ రాజ్ కి సంబంధించి 9 మండలాలకు గాను 22 కోట్ల 71 లక్షల రూపాయలతో 328 పనులకు మంజూరు చేయడం జరిగిందన్నారు.. ఇందులో 313 పనులు గ్రౌండింగ్ అయ్యాయని,ఇంకా మద్దికెర, ఆలూరు, దేవనకొండ మండలాల్లో 15 పనులు ఎందుకు గ్రౌండింగ్ కాలేదని, వెంటనే గ్రౌండింగ్ చేసి డిసెంబర్ 31 వ తేది నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ పంచాయతీ రాజ్ ఇంజనీర్ లను ఆదేశించారు.. హౌసింగ్ కి సంబంధించి చిప్పగిరి, మద్దికెర, ఆలూరు మండలాల్లో స్టేజ్ కన్వర్షన్ లలో, పూర్తి చేయడంలో పురోగతి చాలా తక్కువగా ఉందన్నారు..నిర్దేశించిన లక్ష్యాలను డిసెంబర్ నాటికి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హౌసింగ్ ఏఈ లను ఆదేశించారు.. హౌసింగ్ కి సంబంధించి వచ్చిన న్యూ గైడ్లైన్స్ గురించి మండల స్థాయి అధికారులకు తెలియచేసే విధంగా టెలి కాన్ఫరెన్స్ నిర్వహించాలని కలెక్టర్ హౌసింగ్ పిడి ని ఆదేశించారు.. పత్తికొండ డివిజన్లో కన్వర్షన్ అప్రూవల్స్ లేకుండా అనధికార లేఔట్లు వేస్తున్నారని ఫిర్యాదులు వస్తున్నాయని కలెక్టర్ తెలిపారు ఈ అంశం పైన తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు.. డిపిఓ, డిఎల్పిఓ, తహసిల్దార్, ఆర్డీవోలు సబ్ రిజిస్ట్రార్ ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని అంశం మీద తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సాగు నీటి సంఘాల ఎన్నికల ఓటర్ల జాబితాలో తప్పులు జరిగితే సంబంధిత తహశీల్దార్ల పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. నీటి సంఘాల ఎన్నికల నిర్వహణపై దృష్టి సారించాలని జాయింట్ కలెక్టర్, ఆర్డీఓలను కలెక్టర్ ఆదేశించారు. పదవ తరగతి విద్యార్థులకు డిసెంబర్ 1 నుంచి వర్చువల్ పద్ధతిలో పాఠాల బోధన ప్రారంభం కావాలని,ఇందుకు సంబంధించి రేపు ట్రయల్ రన్ నిర్వహించాలని కలెక్టర్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. పత్తికొండ డివిజన్ లో 83 వేల మంది విద్యార్థులు ఉంటే 20 వేల 783 ఆబ్సెంట్ అయ్యారని, ఏ కారణాల చేత ఆబ్సెంట్ అయ్యారో, రిమార్క్ లను తనకు సమర్పించాలని కలెక్టర్ జిల్లా విద్యా శాఖ అధికారిని ఆదేశించారు.. విద్యార్థులకు అపార్ కార్డు జనరేషన్ చేయడంలో కృష్ణగిరి, ఆలూరు, మద్దికె ర, దేవనకొండ మండలాలు వెనుకబడి ఉన్నాయని, త్వరితగతిన అపార్ కార్డులు జనరేషన్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత మండల విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.. పాఠశాలలను తనిఖీ చేయడంలో కూడా పురోగతి తీసుకొని రావాలని కలెక్టర్ పేర్కొన్నారు..

ఆర్ డబ్ల్యూ ఎస్ కి సంబంధించి త్రాగునీటి ట్యాంక్ లు ఎన్ని ఉన్నాయి? ఎన్ని నింపారని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈని ఆరా తీశారు? 7 ట్యాంకులు ఉన్నాయని ఇప్పటికీ 80 శాతం నింపడం జరిగిందని పెండింగ్ లో ఉన్న వాటిని 15 రోజుల్లో నింపేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఈ కలెక్టర్ కి వివరించారు.. సిపిడబ్ల్యూఎస్ కి సంబంధించి ఫిల్టర్ బెడ్ లను మరమ్మతులను జిల్లా పరిషత్ నిధులతో చేసేందుకు చర్యలు తీసుకుంటామని,అందుకు సంబంధించిన ఎస్టిమేట్ తయారు చేసి పంపాలని కలెక్టర్ ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఈని ఆదేశించారు..

వైద్యం,ఆరోగ్యం, జిల్లా పరిషత్ తదితర శాఖలపై కూడా కలెక్టర్ సమీక్షించారు.

నీటి సంఘాల ఎన్నికలకు సంబంధించి డిసెంబరు 5వ తేదీన నోటిఫికేషన్ జారీ:జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య నీటి సంఘాల ఎన్నికలకు సంబంధించి డిసెంబరు 5వ తేది నాడు నోటిఫికేషన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. 8వ తేదిన ప్రాదేశిక నియోజకవర్గం లు, వాటర్ యూజర్స్ అసోసియేషన్ కు ఎన్నికలు ఉంటాయని, డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు 11వ తేదీన ఎన్నికలు, ప్రాజెక్ట్ కమిటీలకు 14వ తేదీన ఎన్నికలు ఉంటాయని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య తెలిపారు. ప్రతి ప్రాదేశిక నియోజకవర్గం ( ట్యూటోరియల్ కాన్సేటన్సి )కి పోలింగ్ ఆఫీసర్, పోలింగ్ అసిస్టెంట్ ను నామినేట్ చేయడం జరుగుతుందన్నారు. వాటర్ యూజర్స్ అసోసియేషన్ కు సంబంధించి ఒక ఎలక్షన్ ఆఫీసర్, అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ ను మండల స్థాయిలో అపాయింట్ చేయడం జరుగుతుందన్నారు. పోలింగ్ ఆఫీసర్లు, పోలింగ్ సిబ్బందిని వేరువేరుగా వేయడం జరుగుతుందన్నారు. అందుకు సంబంధించిన ఉత్తర్వులు కూడా ఈ రోజు ఇవ్వడం జరుగుతుందన్నారు. పోలింగ్ ఆఫీసర్లుగా విఆర్ఓలు, ఈఓఆర్డిలు నియమిస్తామని పోలింగ్ అసిస్టెంట్ లుగా విఏఓ, సచివాలయం సిబ్బందిని వేయడం జరుగుతుందన్నారు. వాటర్ యూజర్స్ అసోసియేషన్ కు సంబంధించి మండల స్థాయిలో తహశీల్దార్లు, ఎంపిడిఓలను నియమించడం జరుగుతుందన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన భవనాన్ని ఇరిగేషన్, రెవెన్యూ అధికారుల సమన్వయంతో గుర్తించాలన్నారు. మండల స్థాయిలో తహశీల్దార్లు, ఎంపిడిఓ, డివిజనల్ స్థాయిలో ఇరిగేషన్ డిఈను ఎన్నికల నిర్వహణను కోఆర్డినేట్ చేస్తారన్నారు. 2022వ సంవత్సరం వరకు ఎవరైతే నీటి పన్ను చెల్లించారో వారు అర్హులు అని జాయింట్ కలెక్టర్ వివరించారు.. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## విద్యార్థులకు హాజీ మహబూబ్ సాహెబ్ బహుమతులు పంపిణీ

**విద్యతోపాటు క్రీడలలో ప్రతి విద్యార్థి రాణించాలి**




నందికొట్కూరు : నందికొట్కూరు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఎస్ జిఎఫ్ స్కూల్ గేమ్స్ ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్లో కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆల్-హజ్-హాజీ-మహబూబ్ సాహెబ్ హాజరై ఆటల పోటీలకు క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు టీ షర్టులు మెమెంటోలు మెడల్స్ సొంత ఖర్చు తో విద్యార్థులకు బహుమతులు



అందజేయడం జరిగింది ఈ సందర్భంగా హాజీ మహబూస మాట్లాడుతూ బాల్యం నుండే విద్యుత్ తో పాటు క్రీడలలో కూడా ప్రాధాన్యత నిచ్చి విద్యన అభ్యసించాలని అన్నారు. ప్రస్తుతం పదవ తరగతి



చదువుతున్న విద్యార్థులు అధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించిన వారికి రూ 1,016 / అందజేస్తానని ఆయన అన్నారు. మునుముందు కూడా క్రీడలలో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులతో పాటు ప్రైజ్ మనీ రూ 1వే యి కూడా అందిస్తామని మహబూబ్ సాహెబ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్,పీడీ ,టీచర్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**శారీరక దృఢత్వం మానసిక వికాసనికే**

## వీక్లీ పోలీస్ పెరేడ్ డ్రిల్ల్ నిర్వహణ



నంద్యాల : నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశాలమేరకు నంద్యాల పట్టణంలోని జిల్లా పోలీస్ కార్యాలయం ఎదురుగా గల మైదానం నందు నంద్యాల సబ్ డివిజన్ పోలీస్ అధికారులు మరియు వారి సిబ్బందితో వీక్లీ పోలీస్ పెరేడ్ డ్రిల్ల్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ ప్రతి శుక్రవారం ఈ వీక్లీ పోలీస్ పెరేడ్ డ్రిల్ల్ కార్యక్రమం



నిర్వహించడం జరుగుతుందని తప్పనిసరిగా సాయుధ బలగాల సిబ్బంది సివిల్ పోలీసులు అందరూ హాజరుకావాలని తెలియజేశారు. పెరేడ్ డ్రిల్ చేయడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసం కలుగుతుంది. ప్రతి శుక్రవారం పోలీస్ డ్రిల్ మాత్రమే కాకుండా యోగ ఫిజికల్ ట్రైనింగ్ మొదలగునవి నిర్వహించడం జరుగుతుంది. వివిధ రకాల పోలీస్ డ్యూటీలలో ఉన్న అందరూ ఒకే చోట కలవడం ద్వారా సమస్యలు అధికారులకు తెలియజేయడం మరియు ఈ పెరేడ్ డ్రిల్ కార్యక్రమం ఒక రీఫ్రెష్ కోర్సులా సిబ్బందికి ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ చంద్రబాబు నంద్యాల సబ్ డివిజన్ డి.ఎస్.పి శ్రీనివాసరెడ్డి , ఎ ఆర్ డి.ఎస్.పి శ్రీనివాసులు , సాయుధ బలగాల సిబ్బంది, సివిల్ పోలీసులు పాల్గొన్నారు.

## అగ్రికల్చర్ ఏడిఏ విజయ్ శేఖర్ కు వినతిపత్రం



నందికొట్కూరు : నందికొట్కూరు పట్టణంలోని వ్యవసాయ కార్యాలయంలో ఎ డి ఎ విజయ శేఖర్ కు కిసాన్ సభ జిల్లా కోఆర్డినేటర్లు వెంకట సుబ్బయ్య దాసరి శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలసి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కిసాన్ సభ కోఆర్డినేటర్లు మాట్లాడుతూ రైతు తల ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు అమ్ముకోగలుగుతారు రైతు తన పంటని అమ్ముకోవడానికి మార్కెట్లో ధరల సమాచారం ఉచితంగా పొందవచ్చు మండి డీలర్లు రవాణా దారులు ఎరువులు పురుగుల మందుల డీలర్లు వ్యవసాయ రంగానికి సంబంధించిన వ్యవసాయ పరికరాల తయారీదారులు వారి సేవల కోసం ఎక్కువ మంది రైతులను చేరుకోవాలనుకునే వారు కిసాన్ సభ యాప్ లో సభ్యత్వం నమోదు చేసుకోవాలని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు మరియు మిడుతూరు మండలం మండల వ్యవసాయ అధికారులు షేక్షావల్లి, వీరు నాయక్ నందికొట్కూరు మండల పిఆర్ఓ శివకుమార్, మిడుతూరు మండల పిఆర్ఓ మధు జూపాడుబంగ్లా పిఆర్ఓ శివ కిషోర్ గారు పగిడాల మండల పిఆర్ఓ గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్స్ అండ్ పెస్ట్ సైడ్స్ దుకాణాలను ఆకస్మికతనికి

**8.2 లక్షలు ఎరువులను, 4.88 లక్షలు పెస్టిసైడ్స్ ను అమ్మకాలను నిలుపుదల చేసిన విజిలెన్స్ మరియు అగ్రికల్చర్ అధికారులు**



నందికొట్కూరు : నందికొట్కూరు మండలంలోని శ్రీ లక్ష్మీ బాలాజీ ఫర్టిలైజర్స్ అండ్ పెస్ట్ సైడ్స్ మరియు శ్రీ లక్ష్మీనరసింహ ఫర్టిలైజర్ అండ్ పేస్టిసైడ్స్ లో విజిలెన్స్ మరియు స్థానిక మండల వ్యవసాయ అధికారులు శు క్రవారం ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగినది . ఈ తనిఖీలలో స్టాక్ రిజిస్టర్ లోస్టాకులు పూర్తిగా అప్డేట్ చేయనందున స్టాక్ ను తాత్కాలికంగా అమ్మకాలను నిలుపుదల చేయాలని ఆదేశించి హెచ్చరించడం



జరిగింది. రూ 8.2 లక్షలు ఎరువులను మరియు 4.88 లక్షలు పెస్టిసైడ్స్ ను స్టాక్ అమ్మకాలను నిలుపుదల చేయడం జరిగిందని మీడియాకు నందికొట్కూరు మండల వ్యవసాయ అధికారి తెలియజేశారు.

## మాలల సింహగర్జనను జయప్రదం చేయండి

**ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ జిల్లా కోఆర్డినేటర్ మాదారి భోజరాజు**



అమరచింత వనపర్తి నవంబర్ 22 జనం రిపోర్టర్: డిసెంబర్ 1 హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ లో జరిగే మాలల సింహ గర్జనను విజయవంతం చేయాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి వనపర్తి జిల్లా కోఆర్డినేటర్ మాదారి భోజరాజు పిలుపునిచ్చారు. మాదారి భోజరాజు ఆధ్వర్యంలో హలో మాల చలో హైదరాబాద్ డిసెంబర్ 1న జరిగే మాలల సింహ గర్జన గోడపత్రికలను వనపర్తి జిల్లా లోని అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం మాల సంఘాల అధ్యక్షతన వనపర్తి జిల్లా కన్వీనర్ ఉలకలపల్లి మద్దిలేటి, మోజర్ల కృష్ణ కార్యవర్గ సభ్యులు మాదారి రఘురాం బాలస్వామి, చారగుండ్ల కురుమూర్తి బండారు రాజ్ కుమార్ మూలే కురుమూర్తి కోడె రంగస్వామి మరియు తదితర నాయకుల సమక్షంలో విడుదల చేశారు. నాగర్ కర్నూల్ లో గత నెలలో జరిగిన మాలల ఆత్మీయ గౌరవ సమ్మేళనంలో పాల్గొన్న మాల జాతి సంఖ్యా కన్నా పది రెట్లు ఎక్కువ జన సమీకరణ చేసి హైదరాబాద్ లో జరిగే మాలల సింహం గర్జనకు జిల్లావ్యాప్తంగా ఉన్న మాలలు, మాల ఉద్యోగులు, కార్మికులు, కర్షకులు పెద్ద ఎత్తున తరలివచ్చి సింహ గర్జనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## దాస్యం వినయ్ భాస్కర్ జన్మదిన వేడుకలు




హసన్ పర్తి మండలం నవంబర్ 22 జనం రిపోర్టర్: హనుమకొండ జిల్లా లోని 55వ డివిజన్ భీమారంలోనీ మెయిన్ రోడ్డు సెంటర్లో 55వ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు అటికం రవీందర్ ఆధ్వర్యంలో మాజీ బిఆర్ఎస్ ఎమ్మెల్యే, బి ఆర్ ఎస్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ నాయకులు సంగాల విక్టరీబాబు మాట్లాడుతూ దాస్యం వినయ్ భాస్కర్ కు బి ఆర్ ఎస్ పార్టీ తరపున శుభాకాంక్షలు తెలియజేశారు బిఆర్ఎస్ ప్రభుత్వం గత 10 సంవత్సరాలలో రైతులకు ప్రజలకు ఎంతో మేలు చేశారని నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ వృద్ధాప్య పింఛన్లు ఇలాంటివి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు రానున్న రోజుల్లో కూడా కేసీఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ముందుకు తీసుకు వస్తారా అని ప్రజలు కూడా బి ఆర్ ఎస్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో చింతల లక్ష్మణ్ యాదవ్,పోగుల రమేష్,నాతి సమ్మయ్య రాయి కంతి సురేష్, గుంజే సాయికుమార్,పోరెడ్డి శ్రీనివాస్,సంగాల సరోజన,బేతల్లి యాకయ్య, నమ్మిండ్ల రవి,బూర రాంరాజ్,బూర కిట్టు,ఉప్పు ప్రభాకర్,ఉప్పు రమేష్,దేవర సమ్మయ్య,మెరుగోత్తు రఘు,జక్కుల శెంతన్,గడ్డం భగత్,గాదే మహిపాల్,పల్లపు రవికుమార్,కొండేటి హరీష్, ఫెరోజ్ బి ఆర్ యస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# మత్తు కళ్ల లేడీ బాస్ కిల్ చేస్తోందిగా



మత్తు కళ్లతో చిత్తు చేస్తోంది. వాలు చూపులతో వలలు వేస్తోంది. బ్లేజర్‌లో లేడీ బాస్ వైబ్స్ తో మతులు చెడగొడుతోంది. ఇంతకీ ఎవరీ బ్యూటీ అంటే? పరిచయం అవసరం లేదు. ది గ్రేట్ మలైకా అరోరా గురించే ఇదంతా. ఇటీవలే అర్జున్ కపూర్ నుంచి విడిపోయిన ఈ బ్యూటీ .. ఇప్పుడు కెరీర్‌పైనే ఫుల్ గా ఫోకస్ పెడుతోంది. బుల్లితెర రియాలిటీ షోలు.. మోడలింగ్ అసైన్‌మెంట్స్ తో బిజీగా ఉంది. / మరోవైపు సోషల్ మీడియాల్లో అదిరిపోయే ఫోజులతో కట్టిపడేస్తున్న మలైకా.. తాజాగా ఇన్‌స్టాలో షేర్ చేసిన ఫోటోషూట్ లో సంథింగ్ స్పెషల్ గా కనిపించింది. ఈ కొత్త లుక్‌లో బాస్-ఉమెన్ వైబ్స్ ని వెదజల్లుతోంది. మలైకా బూడిద రంగు ఫార్మల్ స్కర్ట్ ధరించి కనిపించింది. ఈ స్కర్ట్ మలైకా అందాన్ని డైనమిజాన్ని పదింతలు పెంచింది. మలైకా ధరించిన వైట్ షర్ట్.. డిజైనర్ దుస్తులకు తగ్గట్టే అదే రంగులో ఫుల్-లెంగ్త్ కోటును ధరించింది. అరోరా ధరించిన ఎలివేటెడ్ ఫార్మల్ దుస్తులు హెలెన్ ఆంథోనీ నుండి ఎంపిక చేసినవి. తన లుక్‌ని ఎలివేట్ చేయడానికి రూప వోహ్రా ఫైన్ జ్యువెలరీ నుండి బంగారు గాజులను ధరించింది. సీనియర్ నటి చంకీ బ్యాంగిల్స్‌ను ధరించింది. మలైకా లుక్ ని మేనకా హరిసింఘాని తీర్చిదిద్దారు. ఈ లుక్‌తో మలైకా ఫార్మల్ వేర్‌ను ఎలా ఎలివేట్ చేయొచ్చో చూపించింది.

# జ్యోతి పూర్వజ్.. నడుముతో స్టన్నింగ్ లుక్

జ్యోతి పూర్వజ్ తాజాగా తన గ్లామర్ ఫోటోషూట్‌తో మరోసారి అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ ఫోటోలో ఆమె సిల్క్ శారీలో, సరికొత్త లుక్ ని చూపిస్తూ ఫ్యాషన్‌కు నూతన స్టైల్ ను తీసుకొచ్చింది. స్పాట్‌లైట్ కింద ఆమె చిరునవ్వు, నాజుకైన హావభావాలు నెటిజన్లను కట్టిపడేశాయి. "ఇల్యూమినేటెడ్ అండర్ ది స్పాట్‌లైట్" అనే క్యాప్షన్‌తో ఆమె షేర్ చేసిన ఈ ఫోటో నెటిజన్ల నుండి విపరీతమైన ఆదరణ పొందుతోంది. / జ్యోతి పూర్వజ్ కెరీర్ గురించి చెప్పుకుంటే, ఆమె తన తొలి అడుగులను కన్నడ టీవీ సీరియల్స్ ద్వారా పెట్టారు. ఆతరువాత ఆమె తెలుగులో 'గుప్పెడంత మనసు' వంటి సీరియల్స్‌లో ముఖ్యమైన పాత్రలతో ప్రేక్షకుల గుండెల్లో స్థానం పొందారు. గుప్పెడంత మనసు సీరియల్‌లో తల్లి పాత్ర ఆమెకు మంచి గుర్తింపు తెచ్చింది. పెళ్లి తరువాత ఆమె తన పేరును జ్యోతి పూర్వజ్‌గా మార్చుకుని, మరింత గ్లామర్ ఫోటోషూట్‌లు చేస్తూ సోషల్ మీడియాలో తన ప్రత్యేకతను చూపిస్తోంది. ప్రస్తుతానికి ఆమె ఫీమేల్ లీడ్‌గా ఓ సినిమా చేస్తోంది. తన ఫిట్‌నెస్, మోడర్న్ ఫ్యాషన్‌ని ప్రదర్శిస్తూ ఆమె యువతకు స్ఫూర్తిగా నిలుస్తోంది. ఇంతకుముందు ఆమె సాధారణ పాత్రలతో మెప్పించినప్పటికీ, ఇప్పటి ఫోటోలలో ఆమె చూపిస్తున్న గ్లామర్ ఆమెను కొత్త హైట్స్‌కు తీసుకువెళ్లేలా ఉంది. నెటిజన్లు ఆమెను పొగడ్తలతో ముంచెత్తుతుండగా, "నిజమైన ఫ్యాషన్ ఐకాన్," "స్పాట్‌లైట్‌లో బ్లాక్ అండ్ వైట్ అందం," అంటూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. అభిమానులు మాత్రమే కాకుండా, ఇండస్ట్రీలోని పలువురు ఆమె టాలెంట్‌ను ప్రశంసిస్తున్నారు. ఇక జ్యోతి పూర్వజ్ నటనకు, గ్లామర్‌కు విలువ ఇచ్చే పాత్ర అవకాశాలను అందిపుచ్చుకోవాలనే ఆమె ప్రయత్నం చేస్తోంల కోసం ఎదురు చూస్తోంది. ఏమాత్రం తగ్గకుండా తన కెరీర్‌లో మెరుగైనది. ఈ ఫోటోతోనే కాకుండా, తన ప్రతి ఫోటోలో కూడా ఆమె ఫ్యాషన్‌ను, స్టైల్‌ను హైలైట్ చేస్తుంది. జ్యోతి పూర్వజ్ రాబోయే రోజుల్లో పెద్ద ప్రాజెక్ట్‌లను సొంతం చేసుకుని టాలీవుడ్‌లో తన ప్రత్యేకతను నిరూపించుకుంటుందని అనిపిస్తుంది. మరి ఆమె లక్కు ఎప్పుడు యూ టర్న్ తీసుకుంటుందో కాలమే సమాధానం ఇవ్వాలి.



# స్పైసీ లుక్స్ తో లవ్లీ బ్యూటీ.. స్టన్నింగ్!



షాన్వి శ్రీవాత్సవ.. తన అందం, టాలెంట్ తో పాటు స్టైల్‌స్టేట్‌మెంట్‌తోనూ ఎప్పటికప్పుడు ప్రత్యేకంగా ఎట్రాక్ట్ చేస్తుంటుంది. ఇటీవల ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన మరికొన్ని ఫోటోలు ఆమె స్టైల్‌కు, గ్రేస్‌కు ప్రత్యక్ష ఉదాహరణ. బ్లాక్ కలర్ ట్రెండీ అవుట్‌ఫిట్‌లో షాన్వి తన గ్లామర్ అందాలను మరింతగా ఎలివేట్ చేస్తూ కనిపిస్తోంది. మొదటి ఫోటోలో షాన్వి నడుము వయ్యారాన్ని చూపుతూ కుర్రాళ్ల మనసులను దోచేస్తోంది. / ఆమె చుట్టూ ఉన్న లైటింగ్ డిజైన్‌తో కలగలిపి అందంగా మెరిసిపోతుంది. ఈ ఫోటోకి "గర్ల్స్ లైక్ టు బ్లింగ్" అనే క్యాప్షన్ షాన్వి ఫ్యాషన్‌పై తన ఆసక్తిని తెలియజేస్తుంది. రెండో ఫోటోలో మిర్రర్ సెటప్‌ను ఉపయోగిస్తూ ఆమె అందాన్ని కొత్త కోణంలో హైలైట్ చేసింది. ఈ ఫోటోలో ఆమె ఎక్స్‌ప్రెషన్స్ కూడా అద్భుతంగా ఉండటంతో ఆమె మరింత హైలెట్ అయ్యింది. మూడో ఫోటోలో, మరింత హాట్ లుక్‌తో సరికొత్త డెఫినిషన్ ఇస్తోంది. ఆమె అవుట్‌ఫిట్ డిజైన్ మరియు సన్నని బంగారు గొలుసులు ఆమె లుక్‌ను మరింత ప్రత్యేకంగా మార్చాయి. షాన్వి కెరీర్ జర్నీ చూసుకుంటే 2012లో 'లవ్లీ' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన షాన్వి, ఆ సినిమాతోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత పలు తెలుగు చిత్రాలలో నటించినా, ఎక్కువగా అవకాశాలు రాకపోవడంతో కన్నడ ఇండస్ట్రీలోకి వెళ్లి అక్కడ స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. కన్నడలో ఆమె చేసిన 'మాస్టర్ పీస్', 'భజరంగీ 2' వంటి సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించాయి. తన టాలెంట్‌తో పాటు గ్లామర్‌ను సరిగ్గా ఉపయోగించుకోవడంతో ఆమెకు వరుస అవకాశాలను తెచ్చిపెట్టింది. సోషల్ మీడియాలో షాన్వి యాక్టివ్‌గా ఉంటూ తరచుగా గ్లామర్ ఫోటోషూట్లను షేర్ చేస్తుంటుంది. ఆమె ఫ్యాషన్ పిక్స్, ట్రెడిషనల్ లుక్స్, వెస్ట్రన్ అవుట్‌ఫిట్స్ అన్నీ కూడా ఆమె అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. షాన్వి ఇప్పుడు తనకు వచ్చిన మంచి అవకాశాలను మరింత పదును పెడుతూ కెరీర్‌లో ఎదిగే దిశగా ప్రయాణిస్తోంది. మరి రాబోయే రోజుల్లో అమ్మడు ఇంకా ఎలాంటి అవకాశాలు అందుకుంటుందో చూడాలి.

# గ్లామర్‌లో కొత్త ప్రయోగం... ఫారియా నెక్స్ట్ లెవల్ లుక్స్

ఫారియా అబ్దుల్లా తొలి సినిమా "జాతి రత్నాలు"తోనే ప్రేక్షకుల మనసుల్లో ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. ఈ చిత్రంలో తన చిలిపితనంతో, అల్లరి క్యారెక్టర్‌తో కుర్రకారుకు ఫేవరెట్‌గా మారిపోయింది. ఆ తరువాత "రావణాసుర" వంటి సినిమాల్లో నటించినప్పటికీ సరైన గుర్తింపు రాలేదు.





కానీ మత్తు వదలరా 2 సినిమా ద్వారా మంచి సక్సెస్ అందుకుంది. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్స్ రాబట్టింది. / అంతే కాకుండా ఫారియా క్యారెక్టర్ కూడా సినిమాలో బాగా హైలెట్ అయ్యింది. ఇక ఇటీవల ఫారియా తన గ్లామర్ ఫోటోషూట్స్‌తో సోషల్ మీడియాను కుదిపేస్తోంది. తాజాగా పంచుకున్న ఈ ఫోటోలలో ఆమె వైట్ డ్రెస్‌లో అద్భుతంగా మెరిసిపోతోంది. తొలి ఫోటోలో ఫారియా తన కర్లీ హెయిర్‌తో, స్టన్నింగ్ పోజ్‌తో చూడగానే ఆకట్టుకునేలా ఉంది. ఆమె కళ్ళతోనే అసలైన అందాన్ని హైలెట్ చేస్తోంది. రెండో ఫోటోలో ఆమె తన సింప్లిసిటీ, ఎలిగెన్స్‌ను హైలైట్ చేస్తూ స్టయిలిష్ లుక్‌లో మెరిసింది. బ్లాక్ మరియు వైట్ కాంబినేషన్ బ్యాక్‌గ్రౌండ్ ఈ ఫోటోకు అదనపు అందాన్ని చేకూరుస్తోంది. మూడో స్టిల్‌లో ఆమె నవ్వుతో అద్భుతమైన ఎక్స్‌ప్రెషన్ ఇస్తూ, తన ఫాలోవర్స్‌ను ముగ్ధులను చేస్తోంది. ఫారియా తనకు తగిన కథానాయక పాత్రల కోసం ప్రయత్నాలు చేస్తూనే ఉంది. ఇటీవలి కాలంలో ఆమె లేడీ ఓరియెంటెడ్ ప్రాజెక్ట్‌కు సైన్ చేసినట్లు సమాచారం. ప్రస్తుతం ఒక తమిళ సినిమాతో పాటు మరో తెలుగు ప్రాజెక్ట్‌పై దృష్టి సారించింది. ఇక ఈ ఫోటోలు చూసిన అభిమానులు ఆమె త్వరలో స్టార్ హీరోలతో పెద్ద ప్రాజెక్టుల్లో నటిస్తుందని నమ్ముతున్నారు. ఫారియా గ్లామర్, టాలెంట్ కలిపి మరో "బ్లాక్ బస్టర్" హిట్ అందుకుంటే, టాలీవుడ్‌లో తన స్థానాన్ని మరింత బలపరచడం ఖాయం. ఈ లేటెస్ట్ స్టిల్స్ ఆమె ఫాలోవర్స్‌ను ఎంతగానో ఆకట్టుకుంటుండగా, ఫారియా తన కెరీర్‌లో కొత్త మలుపు తిప్పే దిశగా ముందుకు సాగుతోందని స్పష్టంగా తెలుస్తోంది.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com